RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 273 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శనివారం 11, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం: కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):జర్నలిస్ట్‌లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయి స్తామని మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 16వేల జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. విదేశాల్లో జర్నలిజం కోర్సులు చదువుకునే వాళ్లకు రూ.5 లక్షలు ఇస్తున్నామని అన్నారు. కరోనా టైంలో స్కూల్ టీచర్లను, జర్నలిస్టులను మానవీయ కోణంలో ఆదుకున్నా మని చెప్పారు. సోమాజిగూడ, బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌ల డెవలప్ మెంట్‌లకు నిధులు కేటాయించామని తెలిపారు. తాము ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామన్నారు.



## మదుపరుల ప్రయోజనాలు
# కాపాడాల్సిందే..!

**అదానీ పరిణామాలపై ప్రమాణపత్రం దాఖలు చేయాలి**

**కేంద్ర ప్రభుత్వాన్ని, సెబీని ఆదేశించిన సుప్రీం**

**అదానీలాంటి ఘటనలు జరక్కుండా చట్టబద్ధమైన చర్యలకు కమిటీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ప్రజామంటలు):అదానీ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టినవారు అమెరికన్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక నేపథ్యంలో భారీ నష్టాల్లో కూరుకుపోయారని, మదుపరులను కాపాడవలసిన అవసరం ఉందని సుప్రీంకోర్టు శుక్రవారం పేర్కొంది. ఈ అంశంపై దేశంలో అమలవుతున్న నియంత్రణ వ్యవస్థల గురించి, తాజా పరిణామాల నేపథ్యంలో చేపట్టిన చర్యల గురించి వివరిస్తూ ప్రమాణ పత్రాన్ని దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెబీని ఆదేశించింది. తదుపరి విచారణ సోమవారం జరుగుతుందని తెలిపింది. న్యాయవాదులు ఎంఎల్ శర్మ, విశాల్ తివారీ దాఖలు చేసిన రెండు ప్రజా

మిగతా... 2లో

## ఇస్రో శాస్త్రవేత్తల
# మరో ఘనత



- నింగిలోకి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్
- ప్రయోగం విజయవంతం అయినట్లు ప్రకటన

2లో

## బీజేపీతోనే
# రాష్ట్ర అభివృద్ధి

- పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్
- పోడు పట్టాలివ్వకుంటే గుణపాఠం తప్పదన్న బండి

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ అన్నారు. హైదరాబాద్ బల్కంపేట్‌లో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రం సమావేశంలో ఆయన పాల్గొన్నారు.



రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రతి బస్తీలోనీ ప్రతి వ్యక్తి సమస్యలను తెలుసుకునేందుకు నరేంద్ర మోడీ శక్తి కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో 17వేల శక్తి కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శక్తి కేంద్రాల్లో మోడీ చేసిన మంచి పనులు, ప్రవేశపెట్టిన పథకాలు వల్ల ప్రజలు పొందిన లాభాలను తెలియజేస్తారని వివరించారు. మోడీ ప్రభుత్వంలో అవినీతి అనేది ఉండదన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలవడం ఖాయమన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు అవినీతి నిర్మూలన చేస్తామని స్పష్టం చేశారు. పోడు భూముల సమస్యను పరిష్కారిస్తానన్న కేసీఆర్ రైతులను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర

మిగతా... 2లో

## 'పోడు' హక్కుదారులే
# అడవి రక్షకులు..

**11.5 లక్షల ఎకరాల పంపిణీకి సిద్ధం..**

**నెలాఖరున అందిస్తాం**

**సాగుదారులందరికీ హక్కు పత్రాలిస్తాం..**

**అడవిని రక్షిస్తామంటూ హామీ ఇవ్వాలి**

**పోడుభూములపై తమది ప్రత్యేక విధానం**

**అడవులను నరికి ఎడారిగా మారుస్తున్నారు**

**గుత్తికోయలతో అడవులను నరికి వేయిస్తున్నారు**


**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం కెసిఆర్**





హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):పోడు భూములపై తమకు ప్రత్యేక విధానం ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల అటవీ భూములు ఉన్నాయని చెప్పారు. పోడుభూములపై ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభలో ప్రకటన చేశారు. పోడుభూములపై ప్రతిసారి రాజకీయం చేయడం సరికాదని ముఖ్యమంత్రి సూచించారు. అటవీ భూములపై ఇప్పటికే నివేదికలు సిద్ధమయ్యాయని వెల్లడించారు. అన్ని పార్టీల నేతలు ఒప్పుకుంటే 11.5 లక్షల ఎకరాలు పంపిణీ చేస్తామన్నారు. గుత్తికోయలను తీసుకువచ్చి అడవులను నరికివేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అటవీ అధికారులపై దాడులు సరికాదన్నారు. గిరిజనులకు గత పాలకులు చేసిన మోసాలు అందరికీ తెలుసన్నారు. పోడు భూములు అనేవి హక్కు కాదు? దురాక్రమణ అని స్పష్టం చేశారు. విచక్షణారహితంగా అడవులను నరికేయడం సరికాదన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. పోడు, అటవీ భూములు పలువురికి ఆటవస్తువులా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజనులపై దౌర్జన్యం జరుగకుండా చూడాలని సూచించారు. కొందరు అగ్ర కులస్థులు గిరిజన యువతులను పెండ్లి చేసుకుంటున్నారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పలువురు ఉన్నత కులాలవారు అటవీ భూములను కబ్జాచేశారన్నారు. 10, 20 ఎకరాల పోడు భూములు ఎవరికైనా ఉంటాయా అని ప్రశ్నించారు.

మిగతా... 2లో



## మహేశ్వరంలో ఘోర
# రోడ్డుప్రమాదం

- నలుగురు అక్కడికక్కడే మృతి
- కూకట్‌పల్లిలో డివైడర్‌ను ఢీకొన్న కారు

రంగారెడ్డి,ఫిబ్రవరి10(ప్రజామంటలు):నిర్లక్ష్యం నిండుప్రాణాల్ని బలతీసుకుంటోంది. అతి వేగం కొంపముంచుతోంది. ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట అతివేగంతో ప్రమాదాల బారినపడి చని పోతున్నారు. కన్నవారికి, కుటుంబ సభ్యులకు గుండెకోతను మిగిల్చి వెళ్తున్నారు. నిర్లక్ష్యం కార ణంగా ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా చాలామంది వాహనదారుల్లో మార్పు రావడం లేదు. మహేశ్వరంలో

మిగతా... 2లో

## చేనేత కార్మికులపై
# కేంద్రం వివక్ష



- ఉన్న పథకాలన్నీ ఎత్తేస్తూ పోతున్నారు
- వ్యవసాయం తరవాత అతిపెద్దరంగం చేనేత
- కేంద్రం సాయం చేయకపోయినా నోరుమెదపరా
- కరోనా సంక్షోభంలో వందకోట్లు ఇచ్చి ఆదుకున్నాం
- బడ్జెట్‌పై చర్చలో మంత్రి కెటిఆర్ ప్రసంగం

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):చేనేత కార్మికులపై కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి కేటీఆర్ అన్నారు. మెగాపవర్ లూమ్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరితే స్పందించకపోగా..నేతన్నలకు వాతలు పెడుతోందని విమర్శిం చారు. నేతన్నకు భీమా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దేనన్నారు.నేతన్నలు చనిపోతే కుటుంబానికి రూ. 50 వేలు అందజేశామని చెప్పారు. నేతన్నకు

మిగతా... 2లో



## వైద్యరంగంలో ఆదర్శం

- జిల్లాకో మెడిక్, నర్సింగ్ కాలేజీ
- 850 నుంచి 2790 ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య
- అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి హరీష్ జవాబు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):వైద్యరంగంలో తెలంగాణ పురోగమిస్తోందని, ఆదర్శంగా నిలిచామని మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లాకో మెడికల కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్న ఘనత తమదని అన్నారు. రాష్ట్రం ఏర్పడేనాటికి తెలంగాణలో 3 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, తాము ఒక్క ఏడాదిలోనే 8 వైద్య కళాశాలలు ప్రారంభించామన్నారు. నాడు 850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే తెలంగాణ ఏర్పాటు తర్వాత 2790కి పెంచుకున్నామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో మెడికల్ కాలేజీలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి హరీశ్ రావు సమాధానమిచ్చారు. వైద్యం విషయంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా

మిగతా... 2లో

## దేశంలో బొగ్గు దిగుమతులు
# ఎవరి ప్రయోజనం కోసం..?

- తుక్కుగా విశాఖ ఉక్కును ఎందుకు అమ్ముతున్నారు
- సింగరేణిని అమ్మే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారు..?
- బిజెపి విధానాలను తూర్పారబట్టిన కెటిఆర్




హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):దేశంలో అవసరాలకు తగ్గట్లుగా బొగ్గు నిల్వలు ఉన్నా కూడా దిగుమతులు చేసుకోవడం ఎవరి కోసమని.. పరోక్షంగా బిజెపిని ఉద్దేశించి ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తన అనుయాయులకు బొగ్గు గనులను

మిగతా... 2లో

## ప్రజానాడి






## పవర్ ప్రాజెక్టుల పేరుతో
# వేల కోట్ల దోపిడీ

- విద్యుత్ అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరగాలి
- మీడియాతో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

ఖమ్మం,ఫిబ్రవరి10(ప్రజామంటలు):ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. పవర్ ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ కొనుగోళ్ళ పై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుతరంగంలో పూర్తి అవినీతి నెలకొందన్నారు. పాదయాత్రలో భాగంగా ఇక్కడ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ధనదాహంతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు.


మిగతా... 2లో

## మరో రెండు వందే భారత్ రైళ్లు

**ముంబై-షిరిడీ..ముంబై-సోలాపర్ రైళ్లకు పచ్చజెండా**

**ముంబైలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ**

ముంబై,ఫిబ్రవరి10(ప్రజామంటలు):ప్రధాని నరేంద్రమోడీ మరో రెండు వందేభారత్ రైళ్లు ప్రారంభించారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ లో జరిగిన కార్యక్రమంలో ముంబై నుంచి షిర్డీ, ముంబై నుంచి షోలాపూర్‌కు వెళ్లే రైళ్లను మోడీ పచ్చాజెండా ఊపి ప్రారంభించారు. ముంబై - సోలాపూర్ మధ్య తిరిగే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు 455 కి.మీ దూరాన్ని 6 గంటల 30 నిమిషాల్లో చేరుకుంటుంది,



ముంబై సీఎస్టీ నుంచి సాయంత్రం 4:05 నిమిషాలకు బయలుదేరి రాత్రి 10:40 నిమిషాలకు షోలాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తెల్లవారు జామున 6:05 నిమిషాలకు బయలుదేరి మధ్యాహ్నం 12:35 నిమిషాలకు ముంబై సీఎస్టీకి చేరుకుంటుంది. ముంబై - షిర్డీ మధ్య తిరిగే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు 343 కి.మీ దూరాన్ని చేరుకోవడానికి 5 గంటల 25 నిమిషాలు

మిగతా... 2లో



## ఎటుచూసినా
# ఆక్రందనలే ...

- భూకంప శిథిలాల్లో అప్పడే పుట్టిన బిడ్డ
- బిడ్డకు జన్మనిచ్చి చనిపోయిన తల్లి
- బిడ్డను సురక్షితంగా ఆస్పత్రికి తరలింపు
- పాపను దత్తత తీసుకునేందుకు ప్రజల పోటీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ప్రజామంటలు):తుర్కియే, సిరియా సరిహద్దుల్లో సోమవారం తెల్లవారుజామున సంభవించిన భారీ భూకంపం రెండు దేశాల్లో పెను విషాదాన్ని మిగిల్చింది. ప్రభావిత ప్రాంతాల్లో ఎటుచూసినా విషాద దృశ్యాలే దర్శనమిస్తున్నాయి. అయిన వాళ్లను కోల్పోయిన వారి ఆక్రందనలతో ఆ ప్రాంతాలు మార్మోగుతున్నాయి. కొన్ని దృశ్యాలైతే హృదయాలను

మిగతా... 2లో



## మరో రెండు వందే భారత్ రైళ్లు

మొదటి పేజీ తరువాయి..

పడుతుంది.తెల్లవారు జామున 6:20 నిమిషాలకు బయలుదేరి ఉదయం 11:40 నిమిషాలకు షిర్డీకి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షిర్డీ నుంచి సాయంత్రం 5:25 నిమిషాలకు బయలుదేరి రాత్రి 10:50 నిమిషాలకు ముంబై సీఎస్టీకి చేరుకుంటుంది. నెల రోజుల వ్యవధిలో ప్రధాని మోడీ ముంబైలో పర్యటించడం ఇది రెండోసారి. జనవరి 19న, ప్రధానమంత్రి ముంబైలో రూ. 38,000 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. త్వరలో జరగనున్న బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా ఆయన పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

## మదుపరుల ప్రయోజనాలు కాపాడాల్సిందే..!

మొదటి పేజీ తరువాయి..

ప్రయోజన వ్యాజ్యాలుపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాలిచ్చింది. భారతీయ మదుపరుల ప్రయోజనాలను ఏవిధంగా కాపాడాలనే విషయం మమ్మల్ని నిజంగా బాధిస్తోంది. పెట్టుబడిదారులు లక్షల కోట్ల రూపాయల మేరకు నష్టపోయారని పిటిషనర్లు చెప్తున్నారు' అని పేర్కొంది. సెబీని ఉద్దేశించి మాట్లాడుతూ, ఇటువంటి సంఘటనలు మరోసారి జరగకుండా నిరోధించడానికి తగిన విధంగా చట్టపరమైన నిబంధనలను సవరించేందుకు సూచనలు చేయడానికి ఓ నిపుణుల కమిటీని నియమించడంపై ఆలోచిద్దామా? అని అడిగింది. ప్రస్తుతం అమలవుతున్న నియంత్రణ యంత్రాంగం, తాజాగా చేపట్టిన చర్యల గురించి తెలుసుకోవాలనుకుంటున్నామని పేర్కొంది. నియంత్రణ యంత్రాంగాన్ని తగిన విధంగా బలోపేతం చేయవలసిన అవసరం ఉందని పేర్కొంది. పెట్టుబడిదారుల ప్రయోజనాల దృష్ట్యా, సెక్యూరిటీ మార్కెట్ నిలకడగా అభివృద్ధి చెందడం కోసం నియంత్రణ నిబంధనావళిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే ఓ కమిటీని ఏర్పాటు చేయవచ్చునని తెలిపింది.అదానీ గ్రూప్‌పై షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ పన్నిన కుట్రపై న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని పిటిషనర్లు కోరారు. అదానీ స్టాక్స్‌ను హిండెన్‌బర్గ్ షార్ట్ సెల్ చేసిందని, ఫలితంగా పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు స్పందిస్తూ, హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో మార్కెట్ పతనమవడం వెనుక కారణాలపై నివేదికను సోమవారంనాటికి సమర్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెబీని ఆదేశించింది. కేంద్రం, సెబీ (ఊాఇఃఎ)లను సంప్రదించి ఈ నివేదికను రూపొందించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను కోరింది. సెక్యూరిటీ మార్కెట్లకు వర్తించే చట్టాలు, నియంత్రణ శాసనాలలో తగిన సవరణలను సిఫారసు చేసేందుకు ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఆచితూచి మాట్లాడింది. 'మేం ఏం చెప్పినా మార్కెట్ సెంటిమెంట్, పెట్టుబడిదారుల ఆత్మవిశ్వాసం ప్రభావితం కావచ్చునని పేర్కొంది. పెట్టుబడిదారులను కాపాడటానికి పటిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తెలిపింది. మూలధనం ప్రవాహం నిరంతరాయంగా జరుగుతోందని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెడుతున్నారని పేర్కొంది. పిటిషనర్లు తమ వాదనలో, హిండెన్‌బర్గ్ నివేదిక వల్ల కేవలం మన దేశంలోని స్టాక్ ఎక్స్ఛేంజ్ కుదుపునకు గురికావడం మాత్రమే కాకుండా, మన దేశంలోని వ్యాపారవేత్తలు అమలు చేసే వ్యాపార పద్ధతులు ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయని, ఈ పరిస్థితికి కారణమైన హిండెన్‌బర్గ్‌పై రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలోని కమిటీ చేత న్యాయ విచారణ జరిపిం చాలని కోరారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎటువంటి నియంత్రణలు లేకుండా కార్పొరేట్ సంస్థలకు రుణాలు ఇస్తుండటం వల్ల ఆందోళనక ర పరిస్థితులు నెలకొంటున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, భారీ కార్పొరేట్ సంస్థలకు రూ.500 కోట్లకు పైగా రుణాలను మంజూరు చేయడంపై పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలావుండగా, అదానీ గ్రూప్ వివాదం పార్లమెంటులో కూడా పెద్ద ఎత్తున దుమారం రేపుతోంది. సంయుక్త పార్లమెంటరీ సంఘం చేత దర్యాప్తు చేయించాలని కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, బీఆర్ఎస్, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన పట్టుబడుతున్నాయి.

## బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి..

అధ్యక్షులు బండి సంజయ్ మండిపడ్డారు. కుర్చీ వేసుకుని కూర్చోని గిరిజనులకు పోడు భూముల పట్టాలిస్తానని మాట తప్పాడని అన్నారు. కేసీఆర్.. నువ్వు పట్టాలివ్వకపోతే గిరిజనులు నీ ఫామ్ హౌస్ ను దున్నే రోజులు వస్తాయి గుర్తు పెట్టుకో అని హెచ్చరించారు. ఎన్నికలు ఉన్నప్పుడే నీకు గిరిజనుల పోడు భూముల సమస్య గుర్తుకు వస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. ఇవాళ బండి సంజయ్ సమక్షంలో సిరిసిల్ల సెస్ మాజీ వైస్ ఛైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారిని కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన బీజేపీ స్టేట్ ఆఫీసులో మాట్లాడారు.

## దేశంలో బొగ్గు దిగుమతులు ఎవరి ప్రయోజనం కోసం..?

మొదటి పేజీ తరువాయి..

అప్పగిస్తున్న తీరు దేశానికి అంతా తెలుసని కూడా అన్నారు. కేంద్రం ఆధీనంలోని కోల్ ఇండియా కంటే సింగరేణి మెరుగైన ఫలితాలు సాధిస్తున్న మాట వాస్తవం కాదా?.. సింగరేణి ఆధ్వర్యంలో పని చేస్తున్న జెన్‌కో, బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు 91.6 శాతం పీఎల్ఎఫ్‌తో భారతదేశంలో ప్రైవేటు విద్యుత్ కేంద్రాలు, కోల్ ఇండియా సంస్థల కంటే అత్యధిక పీఎల్ఎఫ్ సాధిస్తూ వరుసగా ఆరుసార్లు అవార్డు సాధించడం వాస్తం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.సింగరేణి గనులు ఎందుకివ్వరో కేంద్రాన్ని నిలదీయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ చురకలంటించారు. రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చల్లో సింగరేణిపై ఈటల చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'సింగరేణికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగైదు మైన్స్ ప్రైవేటు వ్యక్తులకు కాకుండా సింగరేణితో మైనింగ్ చేయించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఆయన బీజేపీ పార్టీలో ఉన్నారు, ఆ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్నది. ఆయన మాట్లాడే ప్రతీమాట సంయమనం, ఆలోచించి.. ఒకటి రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం విధానం ఏంది? కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుంది? బొగ్గు గనుల విషయంలో ఏం చేస్తుంది ? ప్రైవేటు వ్యక్తుల విష యంలో ఏం చేస్తుంది? దిగుమతి బొగ్గు విషయంలో ఏం చేస్తుందో అవగా హన ఉందని అనుకుంటున్నా అని కెటీఆర్ అన్నారు. ప్రధాని హైదరాబాద్‌కు వచ్చే ముందు యశ్వంత్ సిన్హా రాష్ట్రపతి అభ్యర్థిగా ఇక్కడకు వస్తే శాసనసభ సభ్యుల సమావేశం పెట్టి సీఎం కేసీఆర్ సూటిగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రం రాష్ట్రాలు, డిస్కంలకు ఉత్తరాలు రాసి దేశీయ బొగ్గును కొనవద్దని చెప్పింది. 25శాతం ఖర్చయితే మాత్రం కూడా దాన్ని పక్కనబెట్టి విదేశాల నుంచి ఖచ్చితంగా దిగుమతి చేసుకోవాలని, నాలుగు రెట్లు విలువైన బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఎవరి కోసం? ఎవరి ప్రయోజనం కోసం చేసింది చెప్పాలి. ప్రధాని ఆస్ట్రేలియాకు పోగానే ఆయన దోస్తుకు పెద్ద బొగ్గు గని రెండునెలల్లోనే వస్తుంది. ఇండోనేషియాకు ప్రధాని పోగానే.. నెల రోజుల్లోనే మళ్లీ దోస్తుపోగానే బొగ్గు గనులు వస్తయ్. ఇవాళ దేశంలో ఏం జరుగుతుందో వారి మనసుకు కూడా తెలుసు. ఒకరి కోసం పని చేసే ప్రభుత్వం ఇక్కడ లేదు. బొగ్గు గనుల కోసం ఆవేదన చెబుతున్నారని అన్నారు.

## ఎటుచూసినా ఆక్రందనలే ...

మొదటి పేజీ తరువాయి..

ద్రవింపజేస్తున్నాయి. ఎంతో మంది చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. కొందరైతే పుట్టుకతోనే కుటుంబాన్ని కోల్పోతున్నారు. తాజాగా అలాంటి వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. సిరియాలో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో జిండేరిస్ ప్రాంతం ఒకటి. అక్కడ భూకంపం ధాటికి అనేక భవనాలు నేలమట్టమ య్యాయి. కుప్పకూలిన ఓ భవనం శిథిలాల నుంచి అప్పుడే పుట్టిన పసికందును సహాయక బృందాలు సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భూకంపం వచ్చిన కాసేపటికి ఆ బిడ్డ తల్లికి పురిటి నొప్పులు వచ్చాయి. బిడ్డకు జన్మనిచ్చి ఆ తల్లి చనిపోయింది. ఆ పాప తండ్రి, నలుగురు తోబుట్టువులు కూడా శిథిలాల కింద చతికిపోయి ప్రాణాలు వదిలారు. సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్న సమయంలో చిన్నారి ఏడుపు వినిపించింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది నెమ్మదిగా మట్టిని, రాళ్లను తొలగించి ఆ పసికందును సురక్షితంగా బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి



తరలించారు. ప్రస్తుతం పాప క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. 'పాపకు ప్రథమ చికిత్స అందించాం. శిశువు ఒంటి మీద చాలా గాయాలు ఉన్నాయి. తీవ్రమైన చలి వల్ల పాపకు హైపోథెర్మియా వచ్చింది. చిన్నారిని కొంత వెచ్చ చేసి, కాల్షియం అందించాల్సి వచ్చింది' అని వైద్యుడు హానీ మారూఫ్ వెల్లడించారు. చిన్నారికి అయా అని నామకరణం చేశారు. అయా అంటే అరబిక్‌లో 'మిరాకిల్' అని అర్థం.

ఇంతటి ఘోరవిపత్తులో ప్రాణాలతో బయటపడినందుకు శిశువుకు ఆ పేరు పెట్టారు. ప్రస్తుతం చిన్నారి ఆలనాపాలనా వైద్యుడు హానీ మారూఫ్ భార్యే చూసుకుంటోంది. తమ కూతురితో



సమానంగా పాలు పడుతున్నట్లు వైద్యుడు తెలిపారు. కాగా, అయా పరిస్థితి తెలుసుకున్న చాలా మంది ప్రజలు చిన్నారిని దత్తత తీసుకునేందుకు ముందుకొస్తున్నట్లు వైద్యుడు మారూఫ్ తెలిపారు. 'చిన్నారిని దత్తత తీసుకునేందుకు చాలా మంది ముందుకొస్తున్నారు. నాకు డజన్ల కొద్దీ కాల్స్ వస్తున్నాయి. అయితే, నేను చిన్నారిని దత్తత తీసుకోవడానికి ఎవరినీ అనుమతించను. అయా బంధువులు తిరిగి వచ్చే వరకు.. తనని నేనే పెంచుతా. నా కన్న కూతురులా చూసుకుంటా' అని వైద్యుడు మారూఫ్ స్పష్టం చేశారు. చిన్నారిని శిథిలాల కింద నుంచి తీసుకెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఇస్రో శాస్త్రవేత్తల మరో ఘనత

బెంగళూరు,ఫిబ్రవరి10(ప్రజామంటలు):భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఉదయం 9.18 నిమిషాలకు ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. తెల్లవారుజామున 6.30 గంటల కౌంట్ డౌన్ అనంతరం.. షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ ప్రయోగించబడింది.

2022 ఆగస్టు 7న ఇస్రో ప్రయోగాత్మకంగా నిర్మించి ప్రయోగించిన ఎస్ఎస్ఎల్వి డి1 రాకెట్ సాంకేతిక కారణాలతో విఫలమైంది. ఉపగ్రహాల్ని కక్షలోకి ప్రవేశపెట్టలేకపోయింది. తాజాగా లోపాల్ని సరిదిద్ది ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ రూపొందించి ప్రయోగిం చారు. డి2 రాకెట్ మొత్తం పొడవు 34 మీటర్లు, వెడల్పు2 మీటర్లు, బరువు 119 టన్నులు. 450 కిలో మీటర్ల ఎత్తులో 785 సెకన్ల వ్యవధిలో 156.3 కిలోల బరువున్న ఈవోఎస్-07, 8.7 కిలోల బరువున్న ఆజాదీ శాట్ 02 ఉపగ్రహం, అమెరికాలోని అంటారిస్ సంస్థకు చెందిన 11.5 కిలోల బరువున్న జానుస్-01 ఉపగ్రహాన్ని రోదసీలోకి పంపారు. ఈ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో అతి తక్కువ ఖర్చుతో అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపించిన దేశంగా ఇస్రో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రపంచ అంతరిక్ష వాణిజ్య మార్కెట్ లో భారత్ దూసుకుపోనుంది. తక్కువ ఖర్చుతో ప్రపంచ దేశాలుకు సంబంధించిన చిన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన ఘనత ఇస్రో సాధించింది.

## వైద్యరంగంలో ఆదర్శం

మొదటి పేజీ తరువాయి..

నిర్లక్ష్యం చేసిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. 60 ఏండ్లలో చేయని పనిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరేండ్లలో చేసి చూపించారని తెలిపారు. వైద్యరంగాన్ని బలోపేతం చేశారని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే 4 మెడికల్ కాలేజీలు వచ్చాయని, వరంగల్ జిల్లాలో 5 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తిలో మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రతిపక్ష సభ్యులన్న సంగారెడ్డి, ములుగులోనూ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 150 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నదని, కానీ రాష్ట్రానికి మాత్రం ఒక్క కాలేజీని కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి ఎయిమ్స్ మంజూరు చేశారు. అక్కడ వసతులు లేవని విమర్శించారు. ఐపీ లేదు, ఓపీ లేదు, ఆపరేషన్లు చేయరన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని భువనగిరి జిల్లా దవాఖానలో ప్రాక్టికల్స్ చేసే అవకాశం కల్పించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీల్లో సీట్లు మూడింతలు పెరిగా యన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారామెడికల్ కాలేజీల్లో అనేక కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ దవాఖానలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్పొరేట్ దవాఖానల్లో ఉపయోగించే ఎయిర్ సాంలార్స్‌ను సర్కారు హాస్పిటళ్లలో ఉపయోగిస్తున్నామని చెప్పారు. నెల రోజుల్లోగా 1457 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేసి, మెడికల్ కాలేజీల్లో ఒక్క ఖాళీ లేకుండా చూస్తామన్నారు. ఈ ఏడాదిలోనే మెదక్‌కు మెడికల్ కాలేజీ మంజూరు చేయనున్నామని వెల్లడించారు. అవసరమైన ప్రతిచోట పల్లె, బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## చేనేత కార్మికులపై కేంద్రం వివక్ష

మొదటి పేజీ తరువాయి..

చేయూత కార్యక్రమం ద్వారా కరోనా టైంలో రూ.100 కోట్లు కేటాయించామని తెలిపారు. 35 కోట్ల రుణాలు మాఫీ చేశామని చెప్పారు. ఒకరు ప్రగతి భవన్ ను, మరొకరు సెక్రటేరియట్ ను కూల్చాలని ప్రకటనలు చేస్తున్నారని.. పిచ్చోళ్ళ చేతుల్లో రాష్ట్రం పెట్టొద్దని కేటీఆర్ అన్నారు. గతంలో బీడు భూమిగా ఉన్న దండు మల్కాపూర్ ఇప్పుడు పచ్చగా మారిందన్నారు. సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ కూడా పచ్చగా మారిందన్నారు. ప్రగతిశీల నిర్ణయాల వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐటీఐఆర్ పై కేంద్రాన్ని ఎన్ని సార్లు అడిగిన స్పందించడం లేదని కేటీఆర్ అన్నారు. ఐటీ నిరుద్యోగుల నోట్లో కేంద్రం మట్టికొట్టిందని విమర్శించారు. కర్ణాటక, తెలంగాణాలో ఎందుకు ఐటీఐఆర్ రద్దు చేశారని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేనేత కార్మికులకు ఉన్న పథకాలను రద్దు చేస్తూ పోతుంటే.. తాము మాత్రం పోరుగడ్డపై పేగుబంధమున్న చేతన్నలందరినీ బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని స్పష్టం చేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా చేనేత జౌళీశాఖలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'భారతదేశంలో వ్యవసాయం తర్వాత అంతమందికి ఉపాధి కలిగించే రంగాలు చేనేత, జౌళీ అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు చేనేత, జౌళీశాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం చివరి బడ్జెట్ 2013-14లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టింది రూ.70 కోట్లు. ఇవాళ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రికార్డుస్థాయిలో బడ్జెట్ కేటాయింపులే కాకుండా అద్భుతమైన పథకాలు తీసుకువచ్చారు. చేనేత, పవర్‌లూం కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం. కానీ, రంగంపై ప్రధాని మోదీ, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ కత్తికట్టినట్లుగా వ్యవహరిస్తున్నదని' కేటీఆర్ విమర్శించారు.



ఈ ఎనిమిదేళ్లలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు పెద్ద లిస్టే ఉన్నది. ప్రస్తుతం ఉన్న కంటే ముందు 14 మంది ప్రధానులు పని చేశారు. ఏ ప్రధాని చేయని ఆలోచన.. మోదీ చేశారు. చేనేత ఉత్పత్తులపై 5శాతం పన్ను విధించాలని నిర్ణయం తీసుకోవడంతో పాటు ఎన్నిసార్లు చెప్పినా.. లక్షల ఉత్తరాలు రాసిన ఇప్పటి వరకు ఉలుకూ పలుకు లేకుండా ఉండడం శోచనీయం. 5శాతం పన్నును 12శాతం వేసి చేనేత కార్మికులను సావగొట్టాలని ఆలోచన చేస్తున్నట్లుగా వినబడుతున్నది. ఇకనైనా 5శాతం పన్నును విరమించుకొని జీరోకు మార్చి.. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగాలని రాష్ట్రంలోని చేనేత కార్మికులందరి తరఫున హృదయపూర్వకంగా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. కేంద్రం ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకున్నది. ఆలిండియా హ్యాండీ క్రాఫ్ట్ బోర్డు రద్దు చేశారు. ఆల్ ఇండియా పవర్‌లూం బోర్డు చేయడంతో దాని కింద పని చేసే ఎనిమిది టెక్స్‌టైల్ పరిశోధనా సంస్థలు నిర్వీర్యం అయ్యాయి. జాతీయ హ్యాండ్ లూమ్ బోర్డు, ఆల్ ఇండియా జూట్ బోర్డు హైదరాబాద్‌లో ఉన్న కార్యాలయాన్ని తొలగించారు. చేనేత సహకార సంఘం సభ్యుల థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో కేంద్రం వాటా నాలుగుశాతం ఉంటే దాన్ని రద్దు చేశారు. చేనేత కార్మికుల కోసం ఉద్దేశించిన లాంబార్డ్ హెల్త్ ఇన్సురెన్స్, భూంకార్ బీమా యోజన పథకం, హౌస్ కం షెడ్ పథకాలు రద్దు చేయడంతో పాటు మార్కెటింగ్ ఇన్సెంటివ్ పథకం నిబంధనలు తొలగించి అందని ద్రాక్షలా మార్చింది. శుష్క వాగ్దాలు, రిక్త హస్తాలు ఉన్నట్లుంది' అంటూ మండిపడ్డారు.దేశవ్యాప్తంగా నేతన్నల కడుపు కేంద్రం కొడుతున్నది. ఉమ్మడి ఏపీలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నెల్లూరు వెంకటగిరిలో ఉండేది. రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇక్కడ నేతన్నల పిల్లల భవిష్యత్ కోసం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని పదిసార్లు కోరాను. ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యం. నేషనల్ టెక్స్‌టైల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కావాలని కోరినా స్పందన లేదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో సిరిసిల్ల, కమలాపూర్, జమ్మికుంట, చొప్పదండిలోని గర్షకుర్తి ప్రాంతంలో నేతన్నలుంటాయి. ఒకసారి కాదు ఎనిమిదేళు ...గా 'ఎక్కని కొండలేదు.. మొక్కని బండలేదన్నట్టు' ఎవరు కేంద్రంలో మంత్రి ఉంటే కలిశాం. సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ మంజూరు చేయాలని, జమ్మికుంట, కమలాపూర్‌కు హ్యాండ్‌లూం క్లస్టర్‌లు ఏర్పాటు చేయాలని మొత్తుకున్నా స్పందన లేదు. బీజేపీ ఎంపీ కరీంనగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా ఫలితం శూన్యం. కేంద్రం ప్రభుత్వం నేతన్నలకు వాతలు పెడుతూ పోతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు తీసుకువచ్చాం అన్నారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ భూదాన్ పోచంపల్లిలో ఏడుగురు చేనేత కార్మికులు ఒకే రోజు చనిపోతే జోలెపట్టి విరాళాలు సేకరించి ఆ నాడు రూ.3.50లక్షలు సేకరించి కుటుంబానికి రూ.50వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. సిరిసిల్లలో ఒకే వారంలో తొమ్మిది మంది కార్మికులు చనిపోతే ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా పట్టించుకోక పోతే.. పార్టీ తరఫున రూ.50లక్షలు ఇచ్చిన చరిత్ర కేసీఆర్‌దన్నారు. ఈ విషయం అప్పటి టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఈటల రాజేందర్‌కు తెలుసు. నేతన్నల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కాబట్టి కేసీఆర్ రూ.5లక్షల నేతన్న బీమా తీసుకువచ్చి అమలు చేస్తున్నారు. కొత్తగా ఇటీవల కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో అవార్డులు ఇస్తున్నాం. ఏ ఆశయంతో తెలంగాణ సాధించుకున్నామో.. ఆశయం నెరవేరి ఫలితం మన బిడ్డలకు దక్కుతున్నప్పుడు అందరికన్నా ఎక్కువ సంతోషపడేది మామే. వరంగల్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంలో హయాంలో సూరత్‌కు, గుజరాత్‌కు తదితర ప్రాంతాలకు కార్మికులు వలస పోయి 364 కుటుంబాలు.. ఇప్పుడు ఓనర్లుగా తిరిగి వచ్చారంటే కేసీఆర్ ప్రభుత్వం ఘనత అన్నారు.

## మహేశ్వరంలో ఘోర రోడ్డుప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. మహేశ్వరం సమీపంలోని తుమ్మనూరు గేటు వద్ద గురువారం రాత్రి వేగంగా దూసుకొచ్చిన కారు.. డీసీఎంను ఢీకొట్టింది. దీంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. మహేశ్వరం సమీపం లోని తుమ్మనూరు గేటు వద్ద గురువారం రాత్రి వేగంగా దూసుకొచ్చిన కారు.. డీసీఎంను ఢీకొట్టింది. దీంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇకపోతే కూకట్‌పల్లి లోధా రోడ్డులో ఓ కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో దూసుకొచ్చిన కారు డివైడర్ ను ఢీకొట్టి పల్టీ కొట్టింది. కారు టైరు పేలడంతో ఒక్కసారిగా వాహనం అదుపుతప్పింది. ఈ ఘటనలో కారు ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో డ్రైవర్ గాయాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గాయాలపాలైన డ్రైవర్ ను స్థానిక హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పవర్ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల దోపిడీ

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణలో అతిపెద్ద కుంభకోణం పవర్ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో జరిగిందని ఆరోపించారు. ప్రభాకరరావు, రఘుమారావు, గోపాలరావు లను అడ్డంపెట్టుకుని కేసీఆర్ వేలకోట్ల దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎవరూ ఏసీడీ ఒక్క రూపాయి కూడా ఛార్జీలను చెల్లించ కండి అంటూ తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేశారు. అందరం కలసి పోరాడదామని.. కేసీఆర్ మెడలు వంచుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏసీడీ ఛార్జీలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ వైఫల్యంతోనే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కేసీఆర్ ప్రభుత్వం దోపిడీకి పాల్పుడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యుత్ కుంభకోణంపై విచారణ జరుపుతామని తెలిపారు. ప్రభాకం రావు, రఘుమారావు, గోపాలరావులను ఊచలు లెక్కబెట్టిస్తామన్నారు. ఈ కుంభకోణంలో భాగస్వాములైన తారకరామారావు, హరీష్ రావు, కవితారావు, సంతోష్ రావులకు శిక్ష తప్పదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## 'పోడు' హక్కుదారులే అడవి రక్షకులు..


మొదటి పేజీ తరువాయి..

గిరిజనుల హక్కులు కాపాడాల్సిందేనని, అందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. పోడుభూముల దురాక్రమణ జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అటవీ సంపద ఉండాలా, కనుమరుగు కావాలా అని ప్రశ్నించారు. నర్సాపూర్ అడవి ఎలా ఎడారైందో మనమంతా చూశామన్నారు. అడవుల పునరజ్జీవనం చేసే ప్రక్రియ కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 7.8 శాతం గ్రీన్ కవర్ పెరిగిందని ప్రశంసలు వస్తున్నాయని చెప్పారు. పోడు భూముల విషయంలో తమకు స్పష్టత ఉందన్నారు. పోడు భూముల సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఈ నెలాఖరులో పోడు భూముల పంపిణీ ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పంపిణీ చేశాక రైతుబంధు, విద్యుత్, సాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు సాగుచేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని వెల్లడించారు. అయితే భూములు తీసుకున్న గిరిజనులు ఇకనుంచి పోడు భూములను రక్షిస్తామని హామీ ఇవ్వాలన్నారు. చెట్లు నరకబోమని సంతకాలు పెడితేనే భూములు పంచుతామని చెప్పారు. తీర్మానానికి ముందుకురాని గ్రామాలకు పట్టాలిచ్చేది లేదన్నారు. భూముల పంపిణీ పూర్తయ్యాక అటవీ ప్రాంతాలను ఆక్రమిస్తే ఊరుకునేది లేదని, పట్టాలను రద్దుచేస్తామని స్పష్టం చేశారు. భూమిలేని గిరిజన బిడ్డలకు దళితబంధు తరహాలోనే గిరిజన బంధు ఇచ్చి సాయం చేస్తామన్నారు. గిరిజనులపై పోలీసులు, అటవీ అధికారులు దాడిచేయవద్దని సూచించారు. అదేసమయంలో అధికారులపైనా గిరిజనుల దాడులు సహించబోమన్నారు. గుత్తికోయల గూండాగిరి మంచిది కాదని చెప్పారు. అడవిని నరికేసి భూములు ఇవ్వండని అడగడం సబబుకాదని వెల్లడించారు. ఇకనుంచి అటవీ ప్రాంతంలోని ఒక్క చెట్టును కూడా కొట్టనివ్వమని చెప్పారు. అడవుల నరికివేతకు ఎక్కడోచోట ఫుల్‌స్టాప్ పడాలన్నారు. గజం అటవీ భూమి కూడా ఆక్రమణకు గురికావొద్దని, ఆక్రమణను సర్కార్ సహించదని తెలిపారు. అటవీ సరిహద్దులు పెట్టి సాయుధ దళాలతో పహారా ఏర్పాటుచేస్తామని తెలిపారు. గిరిజనుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అడవుల రక్షణ అనేది మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. వాల్మీకి బోయలు, బేదర్, కిరాతక, నిషాధి, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్లు, ఖయితి లంబాడ, భాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతకుముందు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## దళితబంధు తరహాలో గిరిజనబంధు

### హామీని నిలబెట్టుకుంటామన్న కెసిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):దళితబంధు తరహాలోనే గిరిజనబంధు కూడా అమలు చేస్తామని సిఎం కెసిఆర్ మరోమారు స్పష్టం చేశారు. తాము ఇచ్చిన హామీ మేరకు దీనిని అమలు చేస్తామన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ.. దళిత బంధు తరహాలోనే గిరిజన బంధు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. అయితే గుత్తికోయలు చాలా ఆటవికంగా ప్రవర్తిస్తున్నారని, అటవీ అధికారి శ్రీనివాసరావును చంపడం కరెక్టేనా.. అని ప్రశ్నించారు. పోడు భూముల సమస్య న్యాయమైన డిమాండ్ అని, రాష్ట్రంలో 11 లక్షల పోడు భూముల పట్టాలు ఇస్తామని అన్నారు. ఈ నెలలోనే పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇది ఎన్నికల కోసం చేసే దందా కాదని, పోడు భూములంటే దురాక్రమణె, అడవులన్నీ నరికేయడం సరైంది కాదన్నారు. ప్రతిసారీ దీనిపై రాజకీయం చేయడం అలవాటైపోయిందని అన్నారు. గత ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు. తెలంగాణలో గ్రీన్ కవర్ 7.8కి పెరిగిందని అన్నారు. ఇప్పుడు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని, కానీ ఇదే విధంగా కొనసాగడం కరెక్ట్ కాదని, దీనికి ముగింపు రావాలన్నారు. మళ్లీ అటవీ భూములను ధ్వంసం చేస్తే పట్టాలు వెనక్కి తీసుకుంటామన్నారు. అలాగే భూమి లేని వారికి గిరిజన బంధు ఇస్తామని సభలో సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అలాగే పోడు ఇకముందు బంద్ కావాల్సిందేనని అందుకు అఖిలపక్షంలో అంతా తీర్మానం చేద్దామని అన్నారు.



## ప్రభుత్వ బాలికల స్కూల్లో

# వాటర్ ప్లాంట్ నిర్మాణం

**కోరుట్ల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** పట్టణం లోని ప్రభుత్వ బాలిక పాఠశాలకు జిల్లా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సురేష్ -స్వరూప దంపతులు విద్యార్థులకు



మంచి నీటికి ఇబ్బంది ఉందని తెలుసుకొని వాటర్ ప్లాంట్ బహుకరించారు. 700 మంది విద్యార్థులు, 30మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా ఆ కొరత తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భూపతి, ఉపాధ్యాయులు భారతి, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెన్నై లో సినీ నటుడు అర్జున్ నిర్మించిన

# హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

**చెన్నై ఫిబ్రవరి 10 (ప్రజామంటలు బ్యూరో):** ప్రముఖ ఆంగ్ల పత్రిక నిర్వహించనున్న సదస్సులో పాల్గొనడానికి చెన్నైలో పర్యటిస్తున్న టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రముఖ నటుడు సినీ హీరో అర్జున్ సర్జ నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అర్జున్ దంపతులు కల్వకుంట్ల కవితకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ.... చెన్నైలో పర్యటించడం తనకు ఎప్పుడూ ఆనందంగా ఉంటుందని తెలిపారు. తమిళనాడు అస్తిత్వం చాలా గొప్పదని, అక్కడి ప్రజలు స్ఫూర్తిదాయకంగా ఉంటారని అన్నారు. తమిళనాడు ప్రజలు తమ సంస్కృతి భాష చరిత్ర వారసత్వం పట్ల గర్వంగా ఉంటారని, ప్రతి ఒక్కరికి ఆ గౌరవభావం ఉండాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆలోచన తత్వం భారతీయులను ఐక్యంగా ఉంచుతుండడం గర్వంగా ఉందని తెలిపారు. దేశంలోని అతిపెద్ద హనుమాన్ దేవాలయాన్ని నిర్మించినందుకు అర్జున్ కు కవిత అభినందనలు తెలిపారు.



# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎం.బి.ఎ మొదటి సంవత్సరం చదువుతున్న దేయస్లోలు ధరణి అనే పేద విద్యార్థిని ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్



అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. దాత ఎడిఇ ఎన్. శ్రీనివాస్ "విద్యుత్ శాఖ" వారు సహకారంతో ధరణి ఎం.బీ.ఏ ఫస్ట్ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు కొరకు రూ. 4100 /- చెక్కు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశామని చెప్పారు. జీడిమెట్ల, సాయిబాబా నగర్ లో నివాసం ఉంటున్న విద్యార్థిని తండ్రి చిన్నప్పుడే ఇల్లు వదిలేసి వెళ్ళిపోయారని, తల్లి హౌస్ కీపింగ్ పని చేసుకుంటూ పిల్లల్ని చదివించుకుంటూ కుటుంబ భారాన్ని మోస్తుందని, విద్యార్థిని ఆర్థిక సహాయం కొరకు కుటుంబ సభ్యులు ట్రస్ట్ దృష్టికి రావడంతో స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించామని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ మూడే లక్ష్మీదేవి, భరత్, అజయ్, రవి కిరణ్ లు పాల్గొన్నారు.

## ప్రగతి భవన్ వద్ద ఎమ్మెల్యే రాజసింగ్ హల్చల్

**హైదారాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** రాజసింగ్ వాహనాన్ని సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద వదిలేసి వెళ్లేందుకు వచ్చిన రాజసింగ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనకు పనికి రాని వాహనాన్ని ఇచ్చారని ఇప్పటికే ఆ వాహనం అనేక సార్లు మార్గ మధ్య లోనే ఆగిపోయి తనకు ఇబ్బందులు కలుగ చేసిందని, ప్రభుత్వం



తన భద్రత దృశ్య తనకు మరో వాహనాన్ని కేటాయించాలని ఎన్ని విగ్యప్తులు చేసినా పట్టించుకోపోవడంతో నిరసనగా ఈ రోజు సీఎం క్యాంపు కార్యాలయం వద్ద తన వాహనాన్ని వదిలేసి తన నిరసన తెలియజేసి వెళ్లేందుకు వచ్చిన రాజసింగ్ ను పుల్లా రెడ్డి దుకాణం వద్ద ఆపివేసిన పోలీసులు. అతని ఇష్టం మేరకు ఎక్కడకి వెళతాను అంటే అక్కడకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నాము అంటూ పోలీసులు రాజసింగ్ కు తెలిపారు.



జనగామ జిల్లా బచ్చన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు మెరుగు పరచాలని, విధులలో నిర్లక్ష్యం వహించవద్దని డాక్టర్లను సిబ్బందిని హెచ్చరించిన జనగామ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు.

## ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మహా శివరాత్రి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం

**హనుమకొండ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** ఓరుగల్లు అంటేనే ఒక గొప్ప శైవ క్షేత్రం పట్టుదల కు మారు పేరు అయిన ఓరుగల్లు యువత తమ భుజస్కందాలపై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : భద్రకాళీ అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు శేషయ్య. జిల్లాలో మహా శివరాత్రి సందర్భంగా ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమ పోస్టర్ ను హరిత హోటల్ లో, శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు శేషయ్య చేతుల మీదుగా, ఇండస్ ఫౌండేషన్ ఛైర్మెన్, సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చకులు శేషయ్య మాట్లాడుతూ.. ఓరుగల్లు అంటేనే ఒక గొప్ప శైవ క్షేత్రం అని అలాంటి గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంలో మహా శివరాత్రి పర్వదినాన ఇండస్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వేడుకలో ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతాయని, ప్రతీయేటా వైభవంగా జరిగే ఉత్సవాలు ఏడాదికేడాది మరింత వైభవాన్ని సంతరించుకుంటు వైభవంగా జరుగుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాల్సిన బాధ్యత ఓరుగల్లు లో జన్మించిన ప్రతీ జీవిపైనా ఉందని, పట్టుదల కు మారు పేరు అయిన ఓరుగల్లు యువత తమ భుజాలపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇండస్ ఫౌండేషన్ ఛైర్మెన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతీ ఏడూ జరిగినట్టే ఈ సారి కూడా మరింత వైభవంగా మహా శివరాత్రి పర్వదినాన ఫిబ్రవరి 18 న హాయగ్రీవచారి గ్రౌండ్స్ నందు కన్నుల పండుగగా మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. మహా శివరాత్రి అమృత సమయాన మహా లింగ రుద్రాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో వేలాది మంది శివ భక్తుల నడుమ ఘనంగా నిర్వహించడం. బ్రహ్మ శ్రీ మాడుగుల నాగ ఫణి శర్మ గారిచే ప్రవచనం ఉంటుందన్నారు. ప్రముఖ రచయిత, ఇటీవలే రాష్ట్రపతి గారిచే రాజ్యసభకు ఎన్నికైన విజయేంద్ర ప్రసాద్ సందేశం. సీబీఐ మాజీ జేడీ, జేడీ లక్ష్మీనారాయణ చే సందేశం ఉంటుందన్నారు. అలాగే ఓరుగల్లు ప్రత్యేక నృత్యం, కాకతీయుల కళా వైభవానికి ప్రతీక అయిన పేరిణీ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లింగోద్భవ సమయంలో శివుడి అనుగ్రహం కోసం సప్త హారతి ఇవ్వడం జరుగుతుందనితెలిపారు. సప్తహారతి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీత విద్వాంసులు శ్రీ శశిధర శర్మ గారిచే సంగీత విభావరి, 'బుల్లెట్టు బండి' పాటతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మోహనా భోగరాజు, మట్టి పాటలతో మనస్సులను తట్టిలేపిన మాట్ల తిరుపతి, ప్రముఖ గాయకులు, తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దీపు, పల్లె పాటలకు పెట్టింది పేరు లక్ష్మీ గార్లచే సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు. అలాగే తన మాధుర్యమైన మాటలతో, పాటలతో తెలుగు ప్రజలను అలరిస్తున్న సత్యభామ స్వాతి గారిచే శివరాత్రి కార్యక్రమ వ్యాఖ్యానం ఉంటుందని తెలిపారు. అనంతరం, ఓరుగల్లు పూర్వ వైభవానికి కృషి చేస్తున్న విశిష్ట వ్యక్తులైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక ఇత్యాది రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ఓరుగల్లు కు పూర్వ వైభవం తేవడం కోసం కృషి చేస్తున్న విశిష్ఠ వ్యక్తుల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎమ్సి రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్ హిందువాహిని మహానగర అధ్యక్షులు శ్రీరామ్ ఉదయ్, సూర్య ప్రతాప్ రెడ్డి, ప్రభు జీ, నంబూరి సిద్ధార్థ, భూపతి రాజు, తాటికొండ రవి కిరణ్ .రవీందర్ రెడ్డి, నిరంజన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య

- **జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు): మన ఊరు మన బడి కార్యక్రమంపై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... మన ఊరు-మన బడి కార్యక్రమ అమలు మన అందరి బాధ్యత అంటూ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా చేపడుతున్న పాఠశాలల పునరుద్ధరణలో నాణ్యత ప్రమాణాలు పాటించి జిల్లాలోని పాఠశాలలో విద్యుత్,మంచినీరు, ఫర్నీచర్ మరియు డిజిటైలేషన్ మొదలగు వాటిని సమకూర్చి మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ రేటు పెరిగిందని విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పన దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు సొంత కార్యక్రమంగా భావించి పని చేయాలని జెడ్పీ ఛైర్మెన్ పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రభుత్వ లక్ష్యం సాధించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. భావితరాల విద్యార్థిని విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మన ఊరు - మన బడి క్రింద మంజూరి అయిన అన్ని పనులను పూర్తి స్థాయిలో ఒక నిర్దిష్టమైన కాలపరిమితి అనగా తేది:15.05.2023 లోగా ఎట్టి పరిస్థితి లో పూర్తి అగునట్లు



తద్వారా వచ్చే విద్యా సంవత్సరంనకు సిద్ధం చేసి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని సంబందిత కార్యనిర్వాహక ఇంజనీరింగ్ అధికారి (ఇ.ఇ) మరియు డిప్యూటీ ఇ.ఇ.లను ఆదేశించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామానుజాచార్యులు, డి.ఇ.ఓ. జగన్ మోహన్ రెడ్డి, విద్యాశాఖ, ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

## పాలకుర్తి లో అభివృద్ధి, సుందరీకరణ

# పనులు వెంటనే పూర్తి చేయాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు
- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**జనగామ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్లపై శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి క్షేత్రస్థాయిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ పాలకుర్తి సోమేశ్వర ఆలయంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించుటకు, ఏర్పాటు చేస్తున్నట్లు భక్తుల సౌకర్యార్థం సానిటేషన్, క్యూలైన్స్, వీధిలైట్లు, మరుగుదొడ్లు, అంతర్గత రోడ్లు, త్రాగునీరు, గార్డెనింగ్ ప్లాంటేషన్, అభివృద్ధి సుందరీ కరణ పనులు వెంటనే పూర్తి చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరలో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్టులవారీగా విభజించుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికే జాతర అభివృద్ధి పనులపై మంత్రి, జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని జాతరలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయనతోపాటు రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ



ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామిరెడ్డి, డిపిఓ వసంత, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, ఆలయ అధికారులు, చైర్మన్ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ వారు పాల్గొన్నారు.

# విద్యుత్ వాడకంపై రైతులకు అవగాహన

**గొల్లపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలములోని చిల్వకోడూరు సెక్షన్ పరిధి లోని అబ్బాపూర్, పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామములోని రైతులకు కెపాసిటర్ పెట్టుకోవడం వలన కలిగే లాభాల గురించి ప్రదర్శన ద్వారా ఎస్ఈ జి. సత్యనారాయణ అవగాహన కల్పించారు. 7.5 ఆంపియర్ కరెంట్ తీసుకున్న మోటార్ కు 2 కెవిఏఆర్ కేపాసిటర్ ఏర్పాటు చేస్తే 6 ఆంపియర్ కరెంట్ మాత్రమే తీసుకొంటుందని, జిల్లాలో 280 మెగా వాట్స్ నుండి 371.81 మెగా వాట్స్ కు వినియోగం జరుగుతుందని, రైతులందరు 100 శాతం మోటార్లకు కేపాసిటర్ లు ఏర్పాటు చేసుకొని అధిక లోడ్ తగ్గించి, విద్యుత్ కోతలు తగ్గించు కోవచ్చని తెలిపారు. కెపాసిటర్ల వాడకం వల్ల, ట్రాన్స్ఫార్మర్ మీద లోడ్ తక్కువ పడటం వలన ఎక్కువ రోజులు కాలిపోకుండా పనిచేస్తాయని, లో ఓల్టేజ్ సమస్య తగ్గి, మోటార్ ఎక్కువ వేడెక్కకుండా, తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తోడుతుందని సత్యనాయన తెలిపారు. ఆటో స్టార్టర్ పెట్టుకోవడం వలన మొదటగా కరెంట్ వచ్చిన సమయాల్లో ఎక్కువ కరెంట్ ను తీసుకుంటుందాని, దీని ద్వారా ట్రాన్స్ఫార్మర్ వై%శీ%డింగ్, మోటార్ వైండింగ్ బలహీనపడి కాలిపోవడము జరుగవచ్చని,



ఒకేసారి అన్ని మోటార్స్ ఆన్ కావడం వలన ట్రాన్స్ఫార్మర్ మీద లోడ్ పడి, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని, రైతులు జాగ్రత్తపడాలని సూచించారు.

## మండల ప్రజా ప్రతినిధులకు,

# అధికారులకు 'టిటీయూ డైరీ' అందజేత

**చిగురుమామిడి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** తెలంగాణ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ తరపున టిటీయూ డైరీ నీ అందజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి గంప చంద్ర శేఖర్, జిల్లా



కార్యదర్శి కక్కేర్ల వేంకటమల్లు, చిగురుమామిడి మండల అధ్యక్షులు వర్మని రవీందర్ మరియు మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కాంతాల ప్రభాకర్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు బొడ్డు తిరుపతి, ఈ కార్యక్రమములో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ సుందరగిరి శ్రీమూర్తి రమేష్, ఎంపీటీసీ సుందరగిరి మెడబోయిన తిరుపతి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎడబోయిన రవీందర్ రెడ్డి, చిగురుమామిడి ఎంపిడిఓ మామిడాల నర్సయ్య లతో పాటు సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి మొదలగువారికి అందించారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### జడ్పీటీసీ గీకురు రవీందర్

**చిగురుమామిడి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రములో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ సందర్శించారు. కంటి వెలుగు



కేంద్రంలో తాను కంటి పరీక్షలు చేయించుకున్న అనంతరం కంటి అద్దాలు తీసుకోనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి మండలంలో ప్రజలు అనూహ్యమైన స్పందన కనబరుస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 4 గ్రామాలలో లక్ష్యానికి మించి దాదాపు 3600 మందికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అందరు కూడా ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో పట్టణ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ధర్మా నాయక్, పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు శ్రీనివాస్, ప్రత్యూష, సూపర్వైజర్ చంద్రకళ, ఏఎన్ఎంలు స్వరూపరాణి, రజిత మహేష్, ఆశావర్కర్లు బెజ్జంకి సరోజన, నాగెల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల

# దిగ్బందాన్ని విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్రత కల్పించకుండా, కేంద్ర ప్రభుత్వం



చేస్తున్న తీవ్ర జాప్యానికి నిరసనగా ఫిబ్రవరి 13 న, హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం చేయాలని మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణ చట్టబద్రత కల్పించి మాదిగలకు, ఉప కులాలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా జంగా జన్మదిన వేడుకలు

**వేలేరు ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని రుద్ర రామేశ్వర స్వామి ఆలయంలో జంగా రాఘవరెడ్డి 58 వ జన్మదిన




వేడుకల సందర్భంగా శివ స్వాములకు భీక్షా కార్యఉకమాన్ని వేలేరు ఉప సర్పంచ్ దంపతులు సులోచన సద్దాం హుస్సేన్ దాదాపు 50 మంది స్వాములకు భీక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. అనంతరం సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ జంగా రాఘవ రెడ్డి అలాగే గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుడిని ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ బైరి అనిల్ యువకులు సలీం మాలిక్, అక్కల ప్రశాంత్ శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తం కావాల్సిందే..!

కేంద్రంలో ఉన్న బిజెపి రామరాజ్యం పేరుతో ఊదర గొడుతూ దేశ ప్రజలకు ఇప్పటికే కర్రుకాల్చి వాతలు పెడుతోంది. గతేడాది ప్రధాని పార్లమెంటులో ప్రసంగం ద్వారా తల్లిని బిడ్డను విడదీశారని ఎపి విభజనపై సానుభూతి ప్రకటించారు. ఇప్పుడేమో ఆనాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కూల్చిందని వాపోయారు.

మూడేళ్లుగా సిఎం జగన్ మూడు ముక్కలాడుతూ.. రాజధానిని విశాఖకు తరలిస్తామన్నా పట్టించుకోలేదు. మూడు రాజధానులు అంటూ వల్లె వేస్తున్నా కేంద్రం చేష్టలుడిగి చూస్తోంది. ఈ క్రమంలో అమరావతే రాజధాని అని రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగన ప్రశ్నకు సమాధానంగా ప్రకటించింది. ఇదంతా తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయడానికి చేస్తున్న ప్రయత్నాల ఎత్తుగడగా భావించాలి. క్రమంగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా బలపడేందుకు బిజెపి చేస్తున్న యత్నాలే తప్ప..ఇక్కడి ప్రజల సమస్యలను, హామీలను నెరవేర్చాలన్న బుద్ధితో చేస్తున్న ప్రయత్నాలు కాదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డా ..బంగారు తెలంగాణ.. కల సాకారం కాలేదు. తెలంగాణ ఏర్పడితే అంతా మంచే జరుగుతుందనుకున్న వారు మోస పోయారు. బలిదానాలు ఇచ్చిన వారి కుటుంబాల అతీగతీ లేదు. ప్రజలకు ఊరట దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కడంలేదు. ఉపాధి కోసం ఎదురు చూసిన వారి కళ్లు కాయలు కాస్తున్నా యి. తెలంగాణ ఉద్యమ జెండా మోసిన వారంతా దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తున్నా పట్టించుకునే వారు లేరు. ప్రగతి భవన్ సామాన్యులకు అందుబాటులో లేదు. సిఎం కెసిఆర్‌ను కలవాలనుకుంటే కుదరదు. గతంలో ఉమ్మడి ఎపిలో సిఎంలను కలవాలనుకుంటే ఇంతగా ఇబ్బంది ఉండేది కాదు. జెండాలు మోసిన జర్నలిస్టులు అధోగతి పాలయ్యారు. వారిని పురుగుల కన్నా హీనంగా చూస్తున్నారు. ఏ పని చేసినా ఓట్లు రాబట్టుకునే ఆలోచనలో తెలంగాణ ప్రభుత్వం నడుస్తోంది. దానినే బంగారు తెలంగాణ అంటూ ఊదర గొడుతున్నారు. ఇదే అవకాశంగా ఇప్పుడు తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, వైటిపి, బిఎస్‌పిలు తమ వంతు గా క్షేత్రస్థాయిలో కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నాయి. ప్రధానంగా ధరణిపై వస్తున్న ఆరోపణలను సరిదిద్దుకునే ప్రయత్నం చయకుండా ఒకటో అరా తప్పులు జరిగితే..ధరణి మొత్తం బాగాలేదని అంటున్నా రని ఎదురుదాడి చేస్తున్నారు. అసెంబ్లీలో మంత్రులు దీనిపై వివరణ ఇచ్చి తప్పులు ఉంటే సరిదిద్దుకుం టామని చెప్పలేకపోయారు. ఈ దశలో ఇప్పుడు రాజన్న రాజ్యం.. అంటూ షర్మిల ఊడిపడ్డారు. ప్రజలను వంచించడానికి ..దోపిడీకి మరో ఎత్తు వేస్తూ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిలమ్మ



హఠాత్తుగా తెలంగాణ గడ్డపై పాదయాత్ర చేస్తూ విమర్శలకు పదను పెట్టారు. ఎపిలో అన్న జగనన్న చేస్తున్న రాజ్యం ఎలా ఉందో ఏనాడూ ఆమె ప్రశ్నించలేదు. అక్కడ ప్రజలు ఎలా ఉన్నారో ఎప్పుడూ ఆరా తీయలేదు. అక్కడ అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో కనుక్కోవడం లేదు. ఒక్క అవకాశం అంటూ గద్దె నెక్కిన జగన్ పాలన ఎలా ఉందో ప్రపంచమంతా చూస్తోంది. అవినీతి కేసుల్లో కూరుకు పోయిన ఓ నేత ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. అక్కడ పాదయాత్రలు చేస్తున్న వారిని అడ్డు కుంటున్నారు. ఎవరు రోడ్డెక్కినా పోలీసులు కేసులు పెడుతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడు గునా.. అడ్డుకుంటున్నారు. అమరావతి పై కేంద్రం ప్రకటనతో కిమ్మనడం లేదు. వైఎస్ వివేకా హత్య కేసుపైనా పెదవివిప్పడం లేదు. ఈ సమస్యలను నిలదీయాల్సిన షర్మిల తెలంగాణపై పడ్డారు. ఇక్కడ ఆస్తులను కాపాడుకునేందుకు అసెంబ్లీలో అడుగు పెట్టాలను కుంటున్నారు. ఇకపోతే ఉమ్మడి ఎపిలో ఉన్న నీటి పంచాయితీలే మరింత ఎక్కువగా మళ్లీ మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. తెలంగాణలో రాజన్నరాజ్యం అంటూ వచ్చిన షర్మిల ఈ ప్రాంత ప్రజలను ఏ విధంగా ఉద్దరిస్తారో ముందు.. ఎపికి వెళ్లి అక్కడ అమలు చేస్తున్న తీరును పరిశీలించి ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. తెలంగాణలో వైఎస్ పేరిట పార్టీ ఏర్పాటు చేసి పాదయాత్ర లతో ఎపిలో పరిపాలనను పక్కదోవ పట్టించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అన్న పాలనగురించి పల్లెత్తు మాట కూడా అనని షర్మిల కెసిఆర్‌పై విరుచుకు పడుతున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో వందరెట్లు మెరుగైన పాలన సాగుతోంది. రాజన్నరాజ్యం తెస్తామన డం..మరో దోపిడీకి తెలంగాణ గురి కాబోతున్నదని ప్రజలు గుర్తించాలి. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాలను క్యాష్ చేసుకోవడం నేటి రాజకీయంగా మారింది. ప్రజలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించంది. లోటస్ పాండ్‌లో ఆత్మీయ సమ్మేళనం అంటూ జరిపిన రాజకీయ హడావిడి చూస్తుంటే..అర్థంటుగా అమె ఎందుకు ఊడిపడ్డారన్నది అర్థం చేసుకోవాలి. ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసం ఆమె రాజకీయ జెండా ఎత్తారో ప్రజలు గమనిం చాలి. విడివడ్డ ప్రత్యేక తెలంగాణలో రాజన్నరాజ్యం ఎలా ఉంటుందన్న ఇంగితం లేకుండా ప్రశ్నించడం.. అనుయాయులు చప్పట్లు కొట్టడం అంతా ఓ డ్రామాగా కనిపించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరవాత కెసిఆర్ గులాబీ పాలన సాగుతున్న చోట రాజన్నరాజ్యం ఎలా వుంటుందన్న ప్రాథమిక ప్రశ్న కూడా ఆమెకు కలగలేదా అన్న అనుమానం మనకు కలుగుతోంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ప్రచారం చేసుకున్న షర్మిల ఇప్పుడు ఎవరు ప్రయోగిస్తే ఇక్కడ వచ్చిపడిం దన్నది తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. నిజానికి ఎపిలో రాజన్నరాజ్యం నడవాలి. కానీ అక్కడంతా అరాచక రాజ్యం నడుస్తోంది. రాజధాని అన్నది లేకుండా...మూడు రాజధానులు ఉండాలన్న విపరీత ఆలోచనలు చేస్తున్న పాలకులు ఉన్నారు. రాజధాని లేకుండా రాజ్యం చేస్తున్నారు. అలా ఎందుకు చేస్తున్నారో షర్మిల ప్రశ్నించడం లేదు. పార్టీలు పెట్టు..ప్రజలను కొల్లగొట్టు అన్న రీతిలో రాజకీయాలు సాగుతున్నాయి. ఆమెను బిజెపి వారే రంగంలోకి దింపారని కొందరు అంటున్నారు. అయితే బిజెపి రాజకీయ డ్రామాలు ఆపకపోతే ప్రజలు నమ్మరు మోడీ ఎంతగా చప్పట్లు కొట్టించుకున్నా..క్షేత్రస్థాయి సమస్యలు ప్రజలు గుర్తించకపోరు. ఇది గమనించి పాలకులు తమ విధానాలు మార్చుకోవాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మంత్రి తెలివి

ఒకప్పుడు జంభక వనాన్ని ధీరా అనే సింహం పాలిస్తుండేది. మంత్రియైన సురకం అనే నక్క పరిపాలనన్న జాగ్రత్తగా చూసు కుంటూ ఉండేది. రాజు మంత్రి తోడుగా జంతువుల పట్ల జాగ్రత్తగా చూసు కుంటుండేవి.

ఆ వనంలో జంతువులన్నిటిలోను కోతులు అధికంగా ఉండేవి. సింహరాజు గారి వద్ద భయం చేత తుంటరి పనులు చేసేవి కాదు. తోటి జంతువులతో స్నేహంగా ఉండేవి.

ఒకసారి కీచకం అనే పరదేశి కోతి వచ్చి చేరింది. అది చాలా





బలమైనది. ఆ కోతి వచ్చిన తర్వాత తన తోటి కోతులన్నిటిని ఐక్య పరిచింది.

అడవిలోని గల ఇతర జంతువులపై తన జాతి కోతులను ఉసిగొలి పింది. కోతులన్నీ ఒకచోట చేరి ఉండేవి. ఆ ప్రాంతాన్ని 'కోతులగుట్ట'గా జంతువులు పిలిచేవి. ఆ ప్రాంతానికి వచ్చే జంతువులను, కోతులు రక్కి, కొడుతూ హింస పెట్టేవి. ఆ ప్రాంతానికి వెళ్లడానికి జంతువులు భయపడేవి. కోతుల గుట్ట తన సామ్రాజ్యంగా కోతియైన కీచకం తరువాత రాజుగా ప్రకటించుకుంది.

సింహరాజు, కోతుల మీదకి తన సైన్యాన్ని పంపించాడు. కానీ యుద్ధంలో ముసలి కోతులు, ఆడ కోతులు, పిల్ల కోతులు సైన్యం గా వచ్చాయి.

సింహరాజు సైన్యంలో గల పెద్ద పులులు, ఎలుగుబంట్లు, తోడేళ్లు వంటి వీర బల సైనికులు యుద్ధానికి వచ్చాయి. కోతి సైన్యంలో గల ముసలి కోతులు, ఆడ ,పిల్ల కోతులను బలహీనమైన సైన్యం వచ్చింది. వాటిని చూస్తూనే సింహరాశి సైన్యం యుద్ధం చేయనికి ఇష్టపడలేదు.

మంత్రియైన నక్కకు ఈ విషయం తెలిసింది. యుద్ధంలో స్త్రీ,బాల,వృద్ధులతో యుద్ధం చేయకూడదు అనేది నీతి శాస్త్రంలో ఉంది. తమ సైన్యం చేసింది,మంచి పనే అనిపించింది. అందుకే బాగా ఆలోచన చేసింది మంత్రి యైన నక్క.

వెంటనే తమ అడవిలోని చింపాంజీ,గిబ్బను, ఒరాంగుటాంగు వంటి ఆఫ్రికా జంతువులను మంత్రి పిలిపించింది.

"మీరు మా రాజ్యంలో గల అడవులలో చాలా కాలంగా వలస వచ్చి నివసిస్తు న్నారు. ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉండగలరు,"అని అడిగింది మంత్రియైన నక్క.

ఆ జంతువులన్నీ సింహరాజుకి నమస్కరించి "ఓ రాజా! మేము ఆఫ్రికా వాసులమే, కానీ ఎన్నాళ్ళయ్యో ఇక్కడ నివాసం ఉంటున్నా ము. ఇంకా మేము వెనుతిరిగేది లేదు.

రాజుగా మీరు ఏది చెప్పినా చేస్తాం." అని జంతువులన్నీ అన్నాయి.

"సరే చాలా మంచి మాట చెప్పారు. మన రాజు గారికి ఇప్పుడు మీ సహాయం కావాలి." అని మంత్రి చెప్పింది.

"సరే చెప్పండి!మా శక్తికి మించిన పని అయినా చేయడానికి సహకరిస్తాం." అని ఆఫ్రికా జంతువులు భరోసా ఇచ్చాయి.

"మన అడవిలో కోతులు అన్ని జంతువులను హింస పెడుతున్నాయి. మూకగా వచ్చి జంతువుల పిల్లలను, ఆడ జంతువులను హింస పెడుతున్నాయి. కోతులన్నీ కూడి, కోతుల గుట్టన చేరాయి . పులులు సింహాలు వెళితే పారిపోయి చెట్లెక్కి కూర్చుంటున్నా యి. మీరు బయలుదేరండి మీ వెంట మా జంతు సైన్యం అంతా తోడుగా ఉంటుంది. మీరంతా కలసి కీచకం కోతిని బంధించి తీసుకురండి. అదే ఈ అశాంతికి కారణం." మంత్రి వివరంగా ఆఫ్రికా జంతువులకు చెప్పింది.

చింపాంజీ, గిబ్బన్,ఒరాంగ్ టాంగ్ వంటి జంతువులు కోతుల గుట్టకు చేరాయి. వెనుక పెద్దపులులతోపాటు జంతు సైన్యం అంతా చుట్టూ ఉంది. చింపాంజీలు కోతుల మీద పడ్డాయి.

వాటి దెబ్బలకు తట్టుకోలేక కోతులు చెట్లు ఎక్కాయి. ఒరాంగు టాంగులు ఆ చెట్లెక్కి వాటిని కిందకి లాగేసి నేలకు కొట్టాయి. గిబ్బనులు ఆ కోతులను వెంటపడి కొట్టాయి. చెట్ల మీద కూడా తాళలేక నలువైపులా చెదిర పారి పోవాలని పరుగులు తీసాయి. చుట్టూ ఉండే జంతు సైన్యం వాటి పని పట్టాయి. కోతులన్నీ అల్లాడి పోయాయి.

చివరకు కోతుల రాజు కీచకం దొరికి పోయింది. పట్టుకొని సింహరాజు కడగ తీసుకొని పోయాయి జంతువులు.

కోతి రాజు సిగ్గుతో తలవంచకుంది. ఒళ్లంతా గాయాలతో రక్తం కారుతుంది. బాధగా అరవ సాగింది.

మంత్రి అయిన నక్క"ఇన్నాళ్ళు అడవిలో నీవు జంతువులను హింసించి బాధ పెట్టావు ఇప్పుడు నీకు తెలిసిందా?"అని అంది.

"ఇప్పుడు నిన్ను శిక్షించబోతున్నాం"అంటూ సింహరాజు గర్జిస్తూ మంత్రి వైపు చూసాడు.

"నిన్ను మా అడవిరాజ్యం నుండి బహిష్క రిస్తున్నాం .వెంటనే ఒంటరిగా వెళ్ళిపో! లేదంటే నీ ప్రాణాలు దక్కవు."అంటూ మంత్రి గట్టిగా అరచింది. ఎదురుగా ఉన్న కోతులను చూసి, "మీరంతా ఈ అడవిలో గల జంతువులతో కలిసిమెలసి అభిమానంగా ఐక్యతగా ఎప్పటిలా ఉండండి. శాంతి నెలకొల్పండి, లేదంటే మీకు కూడా శిక్ష తప్పదు"అనే మంత్రి హెచ్చరించడం జరిగింది.

పెద్ద కోతి అయిన కీచకం అడవి విడిచి వెళ్లిపోయింది.

సింహరాజు, నక్కమంత్రిని జంతువులన్నీ పొగడ్తలతో ముంచాయి.

జంతువులన్నిటికీ మంచి విందును, సింహరాజు ఏర్పాటు చేయడం జరిగింది.

-బెహరా ఉమామహేశ్వర రావు
9290061336.

# పసుపు బోర్డు ఏర్పాటులో బిజెపి విఫలం

పసుపు బోర్డు ఏర్పాటు, మద్దతు ధరల విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పసుపు రైతులు ఇప్పుడు మూడు పార్టీలకు ప్రధాన వస్తువుగా మారారు. ఎవరికి వారు ఆమే పసుపు రైతులకు అండగా నిలిచామని చెప్పుకుంటున్నారు. ఎవరెన్ని చెప్పినా పసుపు రైతులకు



మాత్రం ప్రయోజనం చేకూరడం లేదు. జిల్లాలో అత్యధికంగా పసుపు పండిస్తున్నా పంట మద్దతు ధర కోసం గత కొంతకాలం నుంచి టీఆర్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నది. ఈ విషయంపై కేంద్రం స్పందించడం లేదు. పసుపు పంటకు మద్దతు ధర, తెలంగాణలో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని ఆనాటి ఎంపీ కవిత ఎన్నోసార్లు పార్లమెంట్ ప్రస్తావించినా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. ఆమె నేరుగా ప్రధాని మోడీని కలిసినా లాభం లేకుండా పోయింది. పసుపు బోర్డు విషయంపై ఎంపీ కవిత ఆధ్వర్యంలో దేశంలోని పలు రాష్ట్రాల సీఎంలను కలిశారు. చివరకు బాబా రాందేవ్‌నుకూడా కలసి ఇక్కడికి తీసుకుని వచ్చి పసుపు ఇతర పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమం, మద్దతు ధరలు కనిపించని కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం మద్దతు ధరలపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో ఎర్రజొన్నల రైతుల సమస్యలపై స్పందించ లేదు. కొందరు స్వార్థపరులు వారి ఉనికి కోసం రైతుల ముసుగులో రాజకీయం చేయడానికి ప్రయత్ని స్తున్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు అన్నారు. వారి మాటలు నమ్మి రైతులు మోస పోవద్దని కోరారు. మరోవైపు పసుపు బోర్డు సాధన కోసం బిఆర్ఎస్ నేతలు కేంద్రంపై మరింత ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. పార్క్ ఏర్పాటుకు సహకరించాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరితే చేతులు ఎత్తివేసిందన్నారు. హామీఇచ్చిన ఎంపి అర్వింద్ కూడా పసుపు రైతులకు చేసిందేమీ లేదు. రైతులకు మేలు కోసం నిరంతరం శ్రమిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గత పాలకులకు ఏనాడు కూడా రైతులు కండ్లకు కనిపించలేదా అని అన్నారు. రైతులు ఆధైర్యపడద్దని, రైతుల వెంట ప్రభుత్వం ఉంటుందని, రైతులకు ఎటువంటి నష్టం జరిగిన ప్రభుత్వం స్పందిస్తుందన్నారు.

# ఏకాత్మతా మానవవాద సిద్ధాంతకర్త దీన్ దయాళ్

## ఫిబ్రవరి 11... దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి

కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎంఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాథరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్



ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది.

రాజకీయాలకు చిత్త శు ద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు.

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# మహిళా భద్రతపై దేశవ్యాప్త సైకిల్ యాత్ర

## హైదరాబాద్ చేరుకున్న సైక్లిస్ట్‌ను అభినందించిన డీజీపీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** దేశంలో మహిళా సాధికారత, భద్రతపై అవగాహన పెంచేందుకు దేశవ్యాప్త సైకిల్ యాత్ర చేపట్టిన ఆశా మాల్వియాను రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అభినందిం చారు. మహిళలు ఒంటరిగా ఉన్నా.. ధైర్యంగా ఉండగలరనే సందేశాన్ని ఇస్తున్న ఆమెకు అభినందనలు తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆశా చేపట్టిన 25 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర.. ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్నది. శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్న సందర్భంగా ఆమె డీజీపీని కలిశారు. మహిళల భద్రత, 'సే నో టు డ్రగ్స్'పై విస్తృత ప్రచారం కల్పిస్తుండటాన్ని ఆయన మెచ్చుకున్నారు. 2022 నవంబర్ 1న మధ్యప్రదేశ్ నుంచి ప్రారంభించిన ఆశా యాత్ర ఇప్పటివరకు ఎనిమిది రాష్ట్రాల్లో సాగింది.



# జాతీయ వార్తలు



## పుతిన్‌తో సమావేశమైన అజిత్ దోవల్

**రష్యా, ఫిబ్రవరి 10 (ప్రజా మంటలు) :** జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మాస్కోలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, వివిధ ద్వైపాక్షిక మరియు రంగాల సమస్యలపై చర్చించారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అమలు చేయడానికి కృషిని కొనసాగించాలని అంగీకరించారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై చర్చ జరిగినట్లు రష్యాలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. అధ్యక్షుడు పుతిన్‌తో ఎన్ఎస్ఏ దోవల్ భేటీ అయినట్లు ఎంబసీ ట్విట్టర్‌లో పేర్కొంది. పలు ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై చర్చించామని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారత-రష్యా వ్యూహాత్మక భాగస్వామ్య అమలుకు కలిసి చేయడం కొనసాగించాలని అంగీకరించారు.' రెండు రోజుల పర్యటన నిమిత్తం దోవల్ బుధవారం రష్యా వెళ్లారు. భారత్‌తో సంబంధాలను వైవిధ్యపరచాలని రష్యా కోరుకుంటోందని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సోమవారం అన్నారు.

## హర్యానా బీజేపీ ప్రభుత్వంపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మండిపాటు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (ప్రజా మంటలు):** నజఫ్‌గఢ్ కాలువలో విడుదలయ్యే మురుగునీటిని శుద్ధి చేసే వ్యవస్థను ఏర్పాటు చేయడంలో హర్యానాలోని నీటిపారుదల శాఖ సరైన పురోగతి సాధించలేదని ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు రాసిన లేఖలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తెలిపారు. మురుగునీటి శుద్ధి కోసం మురుగునీటి శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేస్తామని నీటిపారుదల శాఖ నుండి తమ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, ఇంతవరకు సరైన పురోగతి లేదని లెఫ్టినెంట్ గవర్నర్ హర్యానా ముఖ్యమంత్రికి గుర్తు చేసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ఒక లేఖలో పేర్కొంది. యమునా కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి నఫాజ్‌గఢ్ కాలువలోకి విడుదల చేయడానికి ముందు, నివారణ చర్యల కోసం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఛైర్మన్ వికె సక్సేనా ను, ముఖ్యమంత్రి ఖట్టర్‌ను సమావేశపరచవలసిందిగా లేఖలో కోరారు. యమునా కాలుష్యానికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి ఢిల్లీ మరియు హర్యానాల మధ్య కొన్ని సంవత్సరాలుగా విభేదాలున్నాయి.




## ఉత్తరప్రదేశ్‌లో కూతురును చంపిన తల్లిదండ్రులు

**కౌశాంబీ, ఫిబ్రవరి 10 (ప్రజా మంటలు) :** ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబిలో 21 ఏళ్ల మహిళను ఆమె తల్లిదండ్రులు గొంతు కోసి హత్య చేశారు. మహిళ కుటుంబ సభ్యులు ఆమె పర్స్ లో గర్భధారణ పరీక్ష కిట్‌ను కనుగొన్నారు, దీనివల్ల ఆమె ఎవరితోనో అక్రమ సంబంధం కలిగి ఉందని అనుమానించడానికి దారితీసింది. ఇద్దరు బంధువుల సహాయంతో మహిళను హత్య చేసిన తర్వాత, ఆమె గుర్తు తెలియకుండా ఉండేందుకు దంపతులు ఆమె శరీరంపై యాసిడ్ పోసి, మఅతదేహాన్ని పడేశారు. పోలీసులు నలుగురిని కూడా అరెస్టు చేశారు. ఫిబ్రవరి 3న, టెన్ షా అలమాబాద్ గ్రామానికి చెందిన నరేష్ తన కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. దీని తరువాత,ఆమె మఅతదేహం గ్రామం వెలుపల ఉన్న కాలువలో కనుగొనబడింది. ఫిబ్రవరి 3న తమ కుమార్తెను నరేష్, అతని భార్య శోభాదేవి తమ ఇంట్లో గొంతుకోసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసు సూపరింటెండెంట్ బ్రిజేష్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. మహిళ గుర్తింపును దాచేందుకు ఆమె శరీరంపై బ్యాటరీ యాసిడ్ పోశాడని ఎస్పీ తెలిపారు.



## హార్దిక్ పటేల్‌కు పెద్ద రిలీఫ్...

### జామ్‌నగర్ కోర్టులో నిర్దోషిగా విడుదల

**జామ్‌నగర్ ఫిబ్రవరి 10 (ప్రజా మంటలు):** జామ్‌నగర్ కేసులో విరామ్‌గం ఎమ్మెల్యే హార్దిక్ పటేల్ నిర్దోషిగా విడుదలయ్యారు. పాటిదార్ రిజర్వేషన్ ఉద్యమం కేసులో, ఎమ్మెల్యే హార్దిక్ పటేల్ నిర్దోషి అని జామ్‌నగర్ కోర్టు ప్రకటించింది. సమావేశంలో వివాదాస్పద వ్యాఖ్యల కేసులో ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు. 2017 కేసులో వాదనల అనంతరం విరామ్‌గం ఎమ్మెల్యే హార్దిక్ పటేల్ నిర్దోషిగా విడుదలయ్యారు.



2017 నవంబర్ 4న పాటిదార్ ఉద్యమం సందర్భంగా జామ్‌నగర్‌లోని ధుత్సియాలో మాజీ పాస్ నాయకుడు హార్దిక్ పటేల్ నేతఅత్వంలో సభ జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ ప్రసంగంపై ఫిర్యాదు వచ్చింది. దీంతో హార్దిక్ పటేల్‌పై కేసు నమోదైంది. రాజకీయ ప్రసంగాలు చేసినందుకు పాస్ కన్వీనర్ అంకిత్ ఢేడియా, హార్దిక్ పటేల్‌లపై కేసు నమోదైంది.

## గుజరాత్‌లో గిట్టుబాటు ధరకై రోడ్డెక్కిన రైతులు

**భావ్‌నగర్ ఫిబ్రవరి 10 (ప్రజా మంటలు):** నేడు భావ్‌నగర్ జిల్లాలో గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అనేక రకాల పంటలను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఉల్లికి తగిన ధర లేక రైతులు అల్లాడుతుండగా, జిల్లాకు చెందిన ఉద్యానవన రైతులు సైతం సరైన ధర లభించక నానా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాణిజ్య పంటల నుంచి ఉద్యానవన పంటల వరకు దిగుబడి తగ్గిన పంటల ధరలతో కొట్టుమిట్టాడుతున్నాయి. భావ్‌నగర్ జిల్లాలో ప్రతి సంవత్సరం అనుకూలమైన వాతావరణం మరియు అనుపాత వర్షపాతం కారణంగా ఉల్లిపాయలు, కూరగాయలు, చీకు, జమ్రుఖ్, సీతాఫల్, బోర్ వంటి పండ్ల బంపర్ ఉత్పత్తి జరుగుతుంది. అదే సమయంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో, పండ్లను కుప్పలుగా పోస్తారు. మార్కెట్‌కు గిరాకీ లేక నిపుణులు లేక, సీజన్‌లో ఉద్యాన పంటల అమ్మకాలు లేక రైతులు రాత్రిపూట కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.




# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### అసెంబ్లీలో తీర్మానంపై కెసిఆర్‌కు కృతజ్ఞతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వారు అసెంబ్లీ మిడియా పాయింట్‌లో మాట్లాడారు. వాల్మీకి బోయలను కొన్ని రాష్ట్రాలు ఎస్టీ, ఎస్సీ జాబితాలో చేర్చాయని పేర్కొన్నారు. వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో చేర్చాలని 1956 నుంచి ఉద్యమాలు చేస్తున్నారని గుర్తు చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన చెల్లప్ప కమిషన్ రిపోర్ట్ ఆధారంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని వెల్లడించారు.తదుపరి ప్రక్రియ కేంద్రం పరిధిలో ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బోయలకు న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ మాట్లాడుతూ



వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో వీరంతా సిఎం కెసిఆర్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు.





# స్పీకర్ పోచారానికి జన్మదిన శుభాకాంక్షలు

### అసెంబ్లీలో కేక్ కట్ చేసిన స్పీకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. శాసన సభా ప్రాంగణంలోని ఆయన ఛాంబర్‌లో పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు పలువురు స్పీకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్‌తో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి. నర్సింహా చార్యులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో అరాచకాలు

### డబుల్ ఇళ్లన్నీ హరీష్ అనుచరులకే

### బంగారు తెలంగాణ నినాదంగా మారింది

### బిజెపి కర్నార్ మీటింగ్‌లో నటి జీవితా రాజశేఖర్

**సిద్దిపేట,ఫిబ్రవరి10(ప్రజామంటలు):** జిల్లాలో జరుగుతున్న అరా చకాలు చూస్తుంటే సినిమా విల్లను కూడా సరిపోరని బీజేపీ నేత జీవిత రాజశేఖర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ నేత.. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పోచమ్మ గుడి వద్ద నిర్వ హించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవిత మాట్లాడుతూ.... రాష్ట్రంలో బీఆర్ఎస్ ను గెలిపిస్తే కంట్లో నీళ్ళు మాత్రమే మిగిలాయి కానీ పనులు జరగలేదని విమర్శించారు. బ్రతకడానికి బీజేపీని గెలిపించాలని పిలుపు నిచ్చారు. అందరూ కూడా బీజేపీకి మద్దతు ఇస్తున్నట్లు 6359119119 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. జిల్లాలోని కోమటి చెరువులో మిషన్ భగీరథ పథకం లో అవినీతి జరిగిందని బీజేపీ నేత ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా కాలేదు కానీ కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారు కుటుంబంగా మారిందని వ్యాఖ్యలు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు హరీష్ రావు అనుచరులకు మాత్రమే పంపిణీ చేయడంతోనే ఆటో డ్రైవర్ రమేష్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ధరణిలో అన్నీ అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కొనొకార్పస్ చెట్ల వల్ల ప్రజలకు అనారోగ్యాలు వస్తే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. హరితహారం పేరుతో అక్రమాలు చేశారని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అగ్రరాజ్యాంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని జీవిత రాజశేఖర్ కోరారు. బీఆర్ఎస్ ను గెలిపిస్తే కన్నీరు మిగిలిందే తప్ప పనులు మాత్రం జరగలేదని బీజేపీ నేత జీవిత రాజశేఖర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకంలో భారీగా అవినీతిని జరిగిందని జీవిత ఆరోపించారు.

రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుతానన్న కేసీఆర్ తన కుటుంబాన్ని మాత్రమే బంగారమయం చేసుకున్నారని జీవిత విమర్శించారు. ధరణిలో లోపాల కారణంగా రైతులకు అన్యాయం జరుగుతోంద న్నారు. కొనొకార్పస్ చెట్ల వల్ల ప్రజలకు అనారోగ్యం పాలైతే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ప్రధాని మోడీ దేశాన్ని అగ్రరాజ్యాంగా తీర్చిదిద్దుతున్నారని.. అందుకే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని జీవిత కోరారు.

# అర్హులందరికి ఆసరా పెన్షన్లు..

### బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేయాలి

### అసెంబ్లీలో మంత్రి ఎర్రబెల్లి వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** తెలంగాణలో అర్హులైన లబ్ధిదారులందరికీ ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు గువ్వల బాలరాజు, పద్మాదేవేందర్ రెడ్డి, జాజుల సురేందర్, జాఫర్ హుస్సేన్, దానం నాగేందర్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. సాఫ్ట్ వేర్ సమస్యల వల్ల పెన్షన్లకు ఇబ్బంది వస్తున్న చోట సమస్యను పరిష్కారిస్తుమని పేర్కొన్నారు. ఎక్కడా కూడా ట్రాక్టర్, కారు చూసి పెన్షన్లు ఆపడం లేదని, వారి ఆర్థిక పరిస్థితిని బట్టే పెన్షన్లు అందజేస్తున్నామని తెలిపారు. దివ్యాం గులకు నెలనెలా మరిన్ని సదరం క్యాంపులు పెట్టే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,08,498 మందికి కొత్తగా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సంవత్సరానికి పెన్షన్ల కోసం రూ. 861 కోట్లు ఇవ్వగా ప్రస్తుతం తెలంగాణలో రూ. 12వేల కోట్ల ను బడ్జెట్లో కేటాయించామన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్రామంలో వెయ్యి మంది ఉంటే 60, 70 మందికి మాత్రమే పెన్షన్లు అందుతున్నాయని వెల్లడించారు. తెలంగాణలో వెయ్యి మందికి గ్రామంలో ఆరు వందల నుంచి ఏడువందల మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వస్తే రూ. మూడు వేలు ఇస్తామని బీజేపీ నాయకులు మాయమాటలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ. మూడు వేలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో రూ. 200 నుంచి రూ. 500 , అస్సాంలో రూ. 250 నుంచి రూ. 550 , నాగాలాండ్ లో రూ. 200, మిజోరాంలో రూ. 300 మాత్రమే ఇస్తున్నారన్నారు. గొప్పలు చెప్పుకునే ఉత్తర ప్రదేశ్ లో పెన్షన్ రూ . వెయ్యి , మోడీ, అమిత్ షా సొంత రాష్ట్రమైన గుజరాత్ లో వెయ్యి నుంచి రూ. 1,250 వరకు మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మారాజు కావడంతోపెన్షన్ పొందే భార్యాభర్తలలో ఒకరు చనిపోతే వెంటనే మిగిలిన వారికి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి. సంబంధిత మంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.




## ఎమ్మెల్యే సంజయ్ శాడిస్ట్..

# కావాలనే శ్రావణికి వేధింపులు

### ఆత్మాభిమానం కోసమే రాజీనామా: ఎంపి అర్వింద్

**జగిత్యాల,ఫిబ్రవరి10(ప్రజామంటలు):** మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ఆత్మాభిమానం కోసం రాజీనామా చేసిందని నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ ఇటీవల తన చైర్ పర్సన్ పదవికి శ్రావణి రాజీనామా చేసింది. ఈ క్రమంలో ఎంపీ అర్వింద్ ఆమెను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రజా సమస్యలను పరిష్కరించి నందుకు శ్రావణిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కించపరిచాడని మండిపడ్డారు. గతంలో రాయికల్ మాజీ ఎంపీపీ పడాల తిరుపతిపై కూడా వ్యక్తిగత ఆరోపణలు చేసిండని.. అర్వింద్ గుర్తుచేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సైకియాట్రిక్ ట్రీట్మెంట్ అవసరమని ఎంపీ అర్వింద్ సూచించారు. శ్రావణి బీజేపీ పార్టీ కానప్పటికీ తమ పార్లమెంట్ బిడ్డ పరామర్శించామని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ నేతల అహంకారాన్ని పాతాళానికి తొక్కే సమయం ముందుందన్నారు. తమ పూర్తి మద్దతు ఇస్తామని.. రాజకీయాలకు అతీతంగా పోరాడుతామని శ్రావణికి భరోసా ఇచ్చారు. తన ఎన్నికల్లో టీఆరెస్ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు



పని చేశారని.. అందుకే ఒక సోదరుడిగా శ్రావణిని కలిశానని వెల్లడించారు.



## తమిళనాడు పర్యటనలో ఎమ్మెల్సీ కవిత

### నటుడు అర్జున్ నిర్మించిన ఆలయంలో పూజలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10 (ప్రజా మంటలు):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెన్నైలో ప్రముఖ నటుడు సినీ హీరో అర్జున్ సర్జ నిర్మించిన హనుమాన్ దేవా లయాన్ని శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ ఆంగ్ల పత్రిక నిర్వహించ నున్న సదస్సులో పాల్గొనడానికి చెన్నైలో పర్యటిస్తున్న కవితకు అర్జున్ దంప తులు ఘనస్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. దేశంలోని అతిపెద్ద హనుమాన్ దేవాలయాన్ని నిర్మించి నందుకు అర్జున్‌కు కవితఅభినం దనలు తెలి పారు. చెన్నైలో పర్యటించడం తనకు ఎప్పుడూ ఆనందంగా ఉంటుందని అన్నారు. తమిళనాడు అస్తిత్వం చాలా గొప్పదని, ఇక్కడి ప్రజలు స్ఫూర్తి దాయకంగా ఉంటారని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలు తమ సంస్కృతి, భాష, చరిత్ర, వారసత్వం పట్ల గర్వంగా ఉంటారని, ప్రతి ఒక్కరికి ఆ గౌరవభావం ఉండాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆలోచన తత్వం భారతీయులను ఐక్యంగా ఉంచుతుండడం గర్వంగా ఉందని తెలిపారు.



## చాదర్‌ఘాట్‌లో కుంగిన రోడ్డు

### భారీగా గొయ్యి ఏర్పడ్డా తప్పిన ముప్పు

**హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):** నగరంలోని చాదర్‌ఘట్‌లో సడన్‌గా రోడ్డు కుంగిపోవడంతో వాహనదారులు ఒక్కసారి ఉలిక్కి పడ్డారు. ప్రధాన రహదారి కుంగిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. అయితే ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చాదర్‌ఘాట్ రహదారిలో శుక్రవారం రోడ్డు ఒక్కసారిగా కుంగిపోయి,రోడ్డు మధ్యలో పెద్ద గుంతపడింది. చాదర్ ఘాట్ ప్రధాన రహదారిపై 20 అడుగుల సివరేజ్ గుంత కుంగిపోయింది. ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం కావడంతో




వాహనదారులకు ప్రమాదం తప్పింది. వాటర్ వర్క్స్ అధికారులు సంఘటన స్థలం దగ్గర గుంతను తవ్వి తిరిగి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అజంపురా వాటర వర్క్స్ ఇఇ ఆనందరెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే రోడ్డు మధ్యలో అసలు గుంత ఎందుకు పడిందో తెలియదని వాటర్ బోర్డ్ అధికారులు చెబుతున్నారు. సివరేజ్ వాటర్ లైన్ డ్యామేజ్ అయ్యి ఉంటుందని వాటర్ బోర్డ్, బల్దియా అధికారులు భావిస్తున్నారు. కింద 20 ఫీట్ల లోతు ఉంటుందని అధికారులు చెప్పడంతో చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. గుంత పెద్దగా అయ్యే అవకాశం ఉండకపోవచ్చని వాటర్ బోర్డ్ అధికారులు చెబుతున్నారు.


## బండి సంజయ్‌కు బుల్లెట్ ప్రూఫ్ వాహనం

**హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):** బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ కు బుల్లెట్ ప్రూఫ్ వెహికిల్ రెడీ అవుతోంది. త్వరలోనే ఈ వాహనాన్ని ఆయనకు అందజేయనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడైన బండి భద్రత కోసం ఆయన మిత్రులు కొందరు బుల్లెట్ ప్రూఫ్ వెహికిల్ తయారు చేయిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో భాగంగా బండి సంజయ్ వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సభలు, సమావేశాల్లో పాల్గొంటూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. దీంతో భద్రతాపరంగా మరిన్ని జాగ్రత్తలు అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. చేశారు.

## వివేకా హత్యకేసు వచ్చేనెల 10కి వాయిదా

### నిందితులను కడప నుంచి హైదరాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజామంటలు):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణను సీబీఐ కోర్టు వచ్చే నెల 10వ తేదీకి వాయిదా వేసింది. కేసు విచారణలో భాగంగా నిందితులను పోలీసులు శుక్రవారం కడప నుంచి హైదరాబాద్ తీసుకొచ్చారు. నిందితులు సునీల్ యాదవ్, దేవిరెడ్డి శివ శంకర్‌రెడ్డి, ఎర్ర గంగి రెడ్డి, దస్తగిరితో పాటు మరో నిందితుడు ఉమా శంకర్‌రెడ్డిని సీబీఐ కోర్టులో హాజరు పరిచారు. ఉమాశంకర్ రెడ్డి వాహనం ట్రాఫిక్‌లో నిలిచిపోవడంతో మిగిలిన నిందితులను తొలుత కోర్టులో




హాజరుపరచలేదు. అతడు వచ్చేవరకు విచారణను సీబీఐ కోర్టు కాసేపు వాయిదా వేసింది. ఉమాశంకర్‌రెడ్డి వచ్చిన తర్వాత విచారణ ప్రారంభించిన న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చేనెల 10వ తేదీకి వాయిదా వేసింది. నిందితుల్లో శివశంకర్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, సునీల్ యాదవ్ ఇప్పటికే కడప జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉండటంతో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. మరో ఇద్దరు నిందితులు ఎర్ర గంగిరెడ్డి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి బెయిల్‌పై బయట ఉన్నారు.

వివేకా హత్య కేసు విచారణను కొద్దిరోజుల క్రితం ఏపీ నుంచి తెలంగాణకు సుప్రీంకోర్టు బదిలీ చేసిన విషయం తెలిసిందే.

కేసు బదిలీ నేపథ్యంలో సీబీఐ అధికారులు కడప జిల్లా సెషన్స్ కోర్టులో ఉన్న హత్య కేసుకి సంబంధించిన అన్ని ÷ళ్లు, ఛార్జ్ షీట్లు, సాక్షుల వాంగ్మూలాలు, దస్త్రాలను మూడు బాక్సుల్లో హైదరాబాద్ ప్రిన్సిపల్ సీబీఐ కోర్టుకు ఇప్పటికే తీసుకొచ్చారు.

### జూడో పోటీల్లో కొత్తకొండ
## హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో అత్యంత ప్రతిభను ప్రదర్శించినట్లు పీఈటి సునీల్ కుమార్ తెలిపారు. ఇటీవల ఫిబ్రవరి 7,8




తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో 7 వ, రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ జూడో పోటీల్లో 6 గురు విద్యార్థులు హనుమకొండ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. అందులో 8 వ, తరగతికి చెందిన వల్లెపు సౌజన్య, తృతీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. విద్యార్థులను పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అజ్మీర సర్దార్, అధ్యాపకులు శ్రీధర్, సుమదేవి, కృష్ణమూర్తి, మల్లేశం, శ్రీకాంత్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

### ఆపదలో ఆదుకుంటామన్న
## ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గంలోని రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బూత్ ఉపాధ్యక్షులు బొంతల గంగాధర్



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులని పరామర్శించి "బూత్ స్థాయి సభ్యుల సంక్షేమ నిధి" నుండి లక్ష రూపాయల (1,00,000) చెక్కును గంగాధర్ కుటుంబ సభ్యులకు అందజేసిన ఎంపి అరవింద్. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## దివ్యాంగునికి ప్రవాస భారతీయుల చేయూత
### ఆర్థిక సహాయంతో స్వచ్ఛంద ఫ్యాన్సీ షాప్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో గోనెల భిక్షపతి అనే దివ్యాంగునికి ప్రవాసభారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ హెూప్ ఫర్ స్పందన ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహం కోట, డా. సత్యవేణి బొమ్మనారావుల



ఆర్థిక సహాయంతో 1 లక్షా 30 వేల రూపాయల సహకారంతో ప్యాన్సీ షాపుని పెట్టించారు. వృద్ధ తల్లిదండ్రులు, ముగ్గురు ఆడపిల్లల పోషణ, వారి చదువులతో కుటుంబ బాధ్యతలు మీద పడటంతో, వారి నిస్సహాయ స్థితిని గమనించి ఆర్థిక చేయుతను అందించినట్లు వారు తెలిపారు. సంస్థ యొక్క 81 వ, షాపుని బిడియల్ విన్నర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు, హెూప్ ఫర్ స్పందన సమన్వయకర్త డా. ఆరికపూడి రఘు, బిక్షపతి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. సాయం అందించిన హెూప్ ఫర్ స్పందన సంస్థని వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ నేత రాజ ఎల్లయ్య జయంతి

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 10 ( ప్రజామంటలు):** ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొండూరు రాజ ఎల్లయ్య 52 వ జయంతి వేడుకలను శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ బండమైసమ్మ నగర్ అంబేద్కర్ యువజన సంఘంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు రాజ ఎల్లయ్య చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈసందర్భంగా అంధుల పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్, ఫ్రూట్ జ్యూస్ లను పంపిణీ చేశారు. అనంతరం వందలాది మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అద్యక్షులు బి. శ్యాంసుందర్ గౌడ్, పార్లమెంటరీ ఇంచార్జీ టి.రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, లక్ష్మీపతి, వై. శ్రీనివాస్, హరినాథ్ నాయీ, కుర్మ శంకర్, గంధమాల స్పందన రమేశ్, ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్

**మెట్ పల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్వహిస్తున్నటువంటి 11 వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో 18 వ వార్డు లో శక్తి కేంద్రం ఇంచార్జ్ తోకల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా సోమారపు సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.... మన ప్రియతమ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల కోసం 18 గంటల శ్రమిస్తున్నారని భారతీయ జనతా పార్టీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారని గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలు కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో ఎల్ఈడి లైట్లు సీసీ రోడ్లు రైతు నివేదికలు వైకుంఠధామాలు లాంటి అభివృద్ధి పనులను కేంద్రం నిధుల వల్లే ఏర్పాటు అవుతున్న విషయం అందరికీ తెలిసిందే కరోనా విపత్తు సమయాల్లో పేదలు ఎవరు ఆకలితో అలమట్టించోద్దని మూడేళ్లుగా పేదలకు ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రతి వ్యక్తికి ఐదు కిలోలు ఇవ్వడం జరుగుతుంది అలాగే రామగుండం ఎన్టిపిసి ద్వారా 8500 కోట్లతో 4000 మెగావాట్ల ధర్మాలు విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేశారు. ప్రజా వైద్యం కోసం బీబీనగర్ లో ఎయిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించారు పల్లె నుంచి పట్నానికి అక్కడి నుండి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్డును మంజూరు చేసిన ఘనత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదే సికింద్రాబాద్ విశాఖపట్నం వందేమాతరం రైలు ప్రారంభించడం కావడంతో వేలాది మంది ప్రయాణికులకు తక్కువ సమయంలో తమ గమ్యానికి చేరుకునే అవకాశం లభించింది తొమ్మిదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశ అవినీతి కుటుంబ పాలన సాగుతుంది




రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులుస్తున్నప్పటికీ ఏమి ఇవ్వడం లేదని ప్రజల్లో విషం నింపే ప్రయత్నం చేస్తున్నారు ఉప ఎన్నికలు వచ్చిన నియోజకవర్గాల్లో మాత్రమే అభివృద్ధి పనులు చేస్తూ స్వార్థపూరిత రాజకీయాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుంది సీఎం కేసీఆర్ నిరుద్యోగ భృతి వాగ్దానం చేసి యువతకు అన్యాయం చేస్తున్నారు.317 జీవో తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నారు ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు అందకుండా చేస్తున్నారు రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా గ్రానైట్ మాఫియా లిక్కర్ మాఫియా లాంటి అన్నిట్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంతో సహా మంత్రులు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు ప్రత్యక్ష ప్రమేయం ఉంది ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ ఆగడాలు నియోజకవర్గంలో మంత్రులు ఎమ్మెల్యే ఎంపీలు చేస్తున్న దురాగతాలను ఎప్పటికప్పుడు ఎండగాడుతున్నారు ఉద్యోగుల కోసం నిరుద్యోగ దీక్ష రైతు కోసం రైతు దీక్ష 315 జీవ సవరణ కోసం జైలు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైన ఇంటర్ విద్యార్థుల తరపున పోరాటం వరి ధాన్యం కొనుగోలు కోసం ఐకెపి సెంటర్ల సందర్శన ఒకటి కాదు రెండు కాదు ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ ప్రత్యక్ష ఉద్యోగం చేసింది 22 మంది ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యల విషయంలో బిజెపి రాజీలేని పోరాటం చేసింది ఇలా ప్రజల కోసం ఉద్యమిస్తే బిజెపి శ్రేణులైన యువమోర్చా ఎస్సీ మోర్చా మహిళా మోర్చా ఓ బి సి మోర్చా నాయకులపై పోలీసులతో దాడి చేయించి ఆసుపత్రి పాలు చేస్తున్నారు అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ కోరుట్ల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లేందుల శ్రీనివాస్ పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధోనికేల నవీన్, కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు, నాయకులు సునీత వెంకట్, సురభి నవీన్ కుమార్, పూదరి అరుణ, జిల్లా నాయకుడు యాదగిరి బాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, కౌన్సిలర్లు మర్రి పోచయ్య జక్కని సుజాత, మండల అధ్యక్షులు కొమ్మల రాజ్ పాల్ రెడ్డి ముద్దం సత్యనారాయణ గౌడ్. బీజేపీ జిల్లా కార్య వర్గ సభ్యుడు గంప శీను బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సుంకిటి విజయ్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్మూర్ రంజిత్ బీజేయం జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, బొడ్ల గౌతం, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, బిజెపి నాయకులు కొల్లేపు శ్రీనివాస్, మద్దెల లావణ్య వరలక్ష్మి, పుల్ల సౌజన్య, సునంద రాజ రెడ్డి, సుంకే అశోక్, కొయ్యల లక్ష్మణ్ అనిల్ గౌడ్, లోలాపు అనిల్, ఎలిమి ప్రదీప్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ నోటిఫికేషన్లన్నింటిలో వయసు
## మినహాయింపు 2 సం. పొడిగించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.... గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు రెగ్యులర్ గా రాలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వంలో మొన్నటి వరకు కూడా ఉద్యోగ నియామకాల ఊసే లేదు..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల టీస్పిఎస్సీ ద్వారా ప్రకటించిన నోటిఫికేషన్లలో అభ్యర్థుల వయో పరిమితి 18 – 44 గా ప్రకటించారు.. చాలా మంది అభ్యర్థులు పలు ప్రభుత్వ శాఖలలో గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల లో జనరల్ అభ్యర్థులు, కాంట్రాక్ట్ బేసిస్ ఎంప్లాయిస్ దరఖాస్తు చేసుకునే అర్హత కోల్పోయారు.. గతంలో మాదిరిగా టిఎస్ పిఎస్సీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కి 5 సంవత్సరాలు వయసు పొడిగింపు ఇచ్చిన విధంగా అన్ని నోటిఫికేషన్లలో 2 నుంచి 3 సంవత్సరాల వయో పరిమితి పెంచి జనరల్ అభ్యర్థులుగా ఉన్న మరియు కాంట్రాక్ట్ బేసిస్ ఎంప్లాయిస్ గా కొనసాగుతున్న లక్ష మంది నిరుద్యోగులకు ఊరట కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని



కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ తరపున జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సేవదల్ అద్యక్షులు అందే మారుతి బాపూజీ, మెట్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డా. బెజ్జారపు శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ముహమ్మద్ నసీర్ లు పాల్గొన్నారు.



**తరిగొప్పుల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు): మండల కేంద్రములో యుత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జనగాం జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి 58వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోలిపురం గ్రామ సర్పంచ్ ఎర్రాల లక్ష్మి సిద్ధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అర్జుల పోసిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదెపాక శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ మండల నాయకులు అర్జుల అరుణ్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, పవన్, సృజన్, భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.**

## అప్పుల బాధ తాళలేక అన్నదాత ఆత్మహత్య

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** అప్పుల బాధ తాళలేక ఓ యువరైతు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పెంట కుమారస్వామి (36) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ములుకనూరు సహకార సంఘంలో డ్రైవర్ గా పనిచేస్తూ వ్యవసాయం చేసుకుంటున్నాడు. గ్రామంలో తనకున్న రెండు ఎకరాల భూమిలో పత్తి, వరి పంట సాగు చేస్తున్నాడు. ఇటీవల తన వ్యవసాయ భూమిలో



పత్తి, వరి పంట సాగు చేస్తున్నాడు. తన వ్యవసాయ క్షేత్రంలో వేసిన రెండు బోర్లలో నీరు పడకపోవడంతో రూ.3 లక్షల వరకు అప్పు చేశాడు. వేసిన పంటల ద్వారా ఆదాయం రాకపోవడం, చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర ఒత్తిడితో మనస్థాపానికి గురయ్యాడు. గురువారం రాత్రి తన వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి చూస్తే అపస్మారక స్థితిలో కనిపించాడు. వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజకీయ చదరంగంలో దగా పడ్డ ఆడబిడ్డ డాక్టర్. భోగ శ్రావణి

- బీఆర్ఎస్ నేతల అహంకారాన్ని పాతాళానికి తొక్కే సమయం ముందుందన్నారు సంఘీభావ సమావేశంలో ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేసిన కుట్ర పూరిత చర్యలకు విసిగి వేసారి పోయి రాజీనామా చేసిన తన పార్లమెంటరీ ఆడబిడ్డ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్. భోగ శ్రావణి ప్రవీణ్ కుమార్ లను జిల్లా పర్యటనలో పాల్గొన్న బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ సంఘీభావంగా ఇంటికి వెళ్ళి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ....నేటి రాజకీయాలలో ప్రతిపక్షంతో ఎదురయ్యే సవాళ్ల కన్నా పాలక పక్ష వర్గాల లోనే ఏదో అక్కసుతో లేని పోని పరిపాలనా ఇబ్బందులు ఏర్పరుస్తు మానసిక ఒత్తిడి పెంచుతూ ఒకరకమైన అభ్యంతరకర పరిస్థితులు ఏర్పరుస్తున్నారు. అదీ ముఖ్యంగా మహిళ గా డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ కుమార్ లకు ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తునందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కించపరిచాడని మండిపడ్డారు. నేను ఇలా కలవడం వెనుక పార్టీ పరంగా మార్పులు, చేర్పులు, ఆహ్వానాలు లాంటి అంతార్యాలు లేవు ఏది ఏమైనా అది వ్యక్తి యొక్క స్వయం విచక్షణ మాత్రమే. ఇప్పుడు కేవలం దగా పడిన నా పార్లమెంటరీ ఆడ బిడ్డకు అండగా మానవతా దృక్పథంతో భరోసా నింపడానికి మాత్రమే నేను కలిశాను అని అన్నారు. వారి ఇంటికి ప్రత్యేకంగా వచ్చి మనోధైర్యం ఇచ్చినందుకు బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ కు హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు





తెలియజేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ కుమార్.

## హమార ప్రసాద్‌పై చర్యలు తీసుకోండి

సికింద్రాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు): భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమార ప్రసాద్ పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ షెడ్యూల్ క్యాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్




సొసైటీ రాష్ట్ర అద్యక్షులు డి. సుదర్శన్ బాబు తో పాటు పలువురు నాయకులు శుక్రవారం గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తన యూట్యూబ్ ఛానల్ లో హమారా ప్రసాద్ భారత రాజ్యాంగంపై, బాబా సాహెబ్ అంబేద్కర్ పై అభ్యంతరకరమైన వ్యాఖ్యానాలు చేస్తున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్న అతడిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు గాంధీనగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఫిర్యాదు లేఖను అందచేశారు. అలాగే హమార ప్రసాద్ యూట్యూబ్ ఛానల్ ను నిషేదించాలని డిమాండ్ చేశారు.

### ఓదార్చే మాటల కన్నా
## సహాయం చేసే చేతులే మిన్న

- భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యములో సేవా కార్యక్రమములో భాగముగా ఆడపిల్లల పెండ్లి విషయములో నిరుపేద తల్లి దండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమములో కొంత ఆర్థిక సహాయమును అందించుటకై భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఎన్నడూ ముందుంటుంది. సేవా కార్యక్రమాలలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన పునుగపాటి మన్నెమ్మ (కీ.శే.) శ్రీనివాస్ ల కనిష్ట పుత్రిక మమత, గ్రామము. లక్ష్మీదేవి పల్లె అలాగే కస్తూరి గంగారం విజయ దంపతుల ప్రథమ పుత్రిక జ్యోతి – మోతే గ్రామము ల వివాహము సందర్భంగా సేవా సమితి ద్వారా రూ. 10,000/- (అక్షరాల పదివేలు) రూపాయలు, పెళ్లి పట్టు చీరలు గీత సిల్క్ హౌజ్ అధినేత కీ శే కస్తూరి జగదీశ్వర్ ల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కస్తూరి శశిధర్ చేతులమీదుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షులు చిలుకమారి



శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్, సంగీత శ్రీనివాస్, కొమాకుల సుదర్శన్, జోగ మల్లేశం,మాచర్ల శంకర్, అలుస దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 317 జీవోలో బదిలీ అయిన వారికి
# దరఖాస్తు తేదీ పొడిగించిన ప్రభుత్వం
### డీఈవో

**హనుమకొండ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలు పదోన్నతుల 2023 ప్రక్రియ లో భాగంగా 317 జీవో ప్రకారం బదిలీ అయిన ఉపాధ్యాయులు తిరిగి బదిలీ కొరకు దరఖాస్తు చేసుకొనుటకై 12 నుండి 14 వరకు ప్రభుత్వ అవకాశం కల్పించింది. ఆన్లైన్లో బదిలీ దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వారి ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్ మరియు సంబంధిత సర్టిఫికెట్ లు తీసుకొని తనిఖీ కొరకు హాజరు కాగలరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి హనుమకొండ డా.. మమ్మద్ అబ్దుల్ హై తెలిపారు. తేదీ: 12న దరఖాస్తు చేసుకున్న వారు 13న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తనిఖీ చేయించు కోవాలని కోరారు. అదేవిధంగా 13 న దరఖాస్తు చేసుకున్న వారు 14న తారీఖున, 14న దరఖాస్తు చేసుకున్న వారు 15 న తనిఖీ చేయించు కోవాలని సూచించారు. బదిలీ దరఖాస్తు తప్పనిసరిగా వారి సంబంధిత "డి.డి.ఓ" తో తనిఖీ చేయించి, సంతకం చేయించుకొని రాగలరనీ, సంబంధిత డి.డి.ఓ. సంతకం లేని దరఖాస్తులు స్వీకరించబడవని సూచించారు.

# దళితులు వేసిన గుడిసెలు తొలగింపు

**తరిగొప్పుల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** మండలం లోని సర్వే నెంబర్ 844 లో ప్రభుత్వ భూమిలో దళితులు గుడిసెలు వేయగా ఇట్టి భూమిని ఆక్రమించిన వ్యక్తులు తొలగించినారని తెలిపారు. ఈ ప్రభుత్వ భూమి ఎమ్మార్వో కు తెలిపి



ఈ గుడిసెలు వేసుకున్నట్టుగా ఆ బాధితులు తెలుపగా అట్టి ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర దాసు, దామర మైఖేల్, చింతల ఆనందం, ఎర్రవెల్లి వెంకటేష్, కాత రామయ్య, చింతల భాస్కర్, ఎర్రబెల్లి దానియేలు, సుదర్శనం, ఎర్రవెల్లి గాలయ్య, దామెరసు సునంద, ఎర్రబెల్లి సుధాకర్, దామెర వినయ్, ఎర్రవెల్లి స్వామి, ఎర్రబెల్లి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలు నొక్కేస్తారా?
### బిజెపి కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్

**రాంగోపాల్ పేట్ డివిజన్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** ప్రస్తుత అసెంబ్లీ సెషన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జిహెచ్ఎంసి కు సున్నా





నిధులు కేటాయించడం శోచనీయం అన్నారు. రాంగోపాల్ పేట డివిజన్ బిజెపి కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్. ఇందుకు నిరసనకు గాను గురువారం నాడు అసెంబ్లీ వద్ద ధర్నా కు పిలుపునిచ్చారు బిజెపి జిహెచ్ఎంసి కార్పొరేటర్ల వర్గాలు. అందులో భాగంగా ధర్నాకు బయల్దేరుతున్న నేపథ్యంలో కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ను అడ్డుకుని గృహ నిర్బంధం చేశారు పోలీసులు. ఇదంతా పోలీసులతో అధికార పార్టీ పక్షం చేయిస్తున్న తతంగం అని ప్రశ్నించే గొంతుకలు నొక్కేస్తారా? అని మండిపడ్డారు కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్.

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో 63వ వార్షికోత్సవ వేడుకలు



గురువారం ప్రారంభం కాగా శుక్రవారం అంగరంగ వైభవంగా శ్రీవారి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కళ్యాణ వేడుకలను తిలకించి నేత్రానంద భరుతులయ్యారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, కళ్యాణ అక్షితలు మరియు మహా ఆశీర్వచనం చేశారు. కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని సాంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. వైదిక క్రతువులు తిగుళ్ల విశు శర్మ, నంబి నరసింహచార్యులు నిర్వహించగా ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, రుద్రంగి శశాంక మౌళి రుద్రంగి రాఘవ్, అజిత్ శర్మ తోపాటు ఆలయ ఈవో పణతుల వేణుగోపాల్, కమిటీ సభ్యులు ముంచాల రాంగోపాల్ , గౌర్శెట్టి రాజు, గౌరిశెట్టి రామమూర్తి దేశాయ్, బాశెట్టి లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ధర్మపురి అరవింద్ కు మెమోరాండం ఇచ్చిన జిల్లా బి.సి సంక్షేమ సంఘం.

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు మెమోరాండం ఇచ్చిన జగిత్యాల జిల్లా బి.సి సంక్షేమ సంఘం. ఈ సందర్భంగా బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... చట్టసభల్లో బి.సి లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. దేశ జనాభాలో 78 కోట్లకు పైగా అత్యధిక జనాభా కలిగిన అందులో 74% కలిగిన బి.సి లకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడి, నెట్టి వేయబడ్డారు. చట్టసభల్లో బి.సి లకు రిజర్వేషన్లు లేకపోవడం వలన బి.సి లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. పార్లమెంటులో బి.సి బిల్లు ప్రవేశపెట్టి బి.సి లకు 50% రిజర్వేషన్లు కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 42 లక్షల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో బి.సి. ల సంక్షేమానికి కేవలం 2000 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. చట్టసభల్లో బి.సి ల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదు, కేంద్ర ప్రభుత్వం కేంద్ర మంత్రివర్గంలో, రాష్ట్ర మంత్రివర్గంలో లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సిల్ లో స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల నుండి బి.సి. ల ప్రాతినిధ్యం



14% దాటలేదు. బి.సి. లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో, జరుగుతుందో తెలుస్తుంది. బి.సి లకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉన్నది కానీ రాజకీయాలలో రిజర్వేషన్లు లేవు. కావున జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం ఉండేలా పార్లమెంటులో బి.సి బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 29 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి ఎంపీ లేడు, బి.సి ల హక్కుల సాధనే లక్ష్యంగా రాజీలేని పోరాటం చేస్తామని, బి.సి లకు అన్ని రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మరియు కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి యువజన సంఘం జిల్లా కార్యదర్శి సిరిపురం శ్రవణ్ కుమార్, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్, బి.సి. సంక్షేమ సంఘం, రాయికల్ మండల అధ్యక్షుడు బండారి సాయిరాజ్ గౌడ్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు సామల్ల సతీష్, మరియు బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అంటే బిచ్చగాళ్ళ కంటే హీనమా?

◆బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు) :** తెలంగాణ రాష్ట్రంలో 52 శాతానికి పైగా ఉన్న బీసీలకు బడ్జెట్లో కేవలం రెండు శాతం నిధులు కేటాయించడంపై తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఏ విభాగంలో కూడా దామాషా ప్రకారం సరియైన గుర్తింపు లేకపోవడం అన్ని రంగాల్లో బీసీలను అనగదొక్కడం ఎన్నికలవేళ మాత్రం ధృతరాష్ట్ర కౌగిలి వలె దగ్గర తీసుకొని వాడుకుని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాల అధిపత్య పోరులో బీసీలు ఎప్పుడు ఓడిపోతూనే ఉన్నారని రాబోయే ఎలక్షన్లలో బీసీల సత్తా చాటి మా వాటా ప్రకారం మేము అన్ని రంగాల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీల కంటే హీనంగా బడ్జెట్లో నిధులు కేటాయించడం దేనికి సంకేతం అని మాపై మీరు చూపే కపట ప్రేమ ఇంత దారుణంగా ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికలవేళ బీసీలకు దామాషా ప్రకారం ప్రాధాన్యమిస్తామని గొప్పలు చెప్పుకుంటూ అవసరం తీరాక ప్రభుత్వం నాయకులు మొండి చేయి చూపిస్తూ తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నాయని మండిపడ్డారు. బీసీ నాయకుల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఆసన్నమైందని చట్టసభల్లో అన్ని రంగాల్లో ముందుండేందుకు బీసీ నాయకులు యువత పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. అనేక ఏళ్ళుగా ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన బీసీల తలరాతలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని బీసీలలో ఆలోచన శక్తి పెంపొందించుకుని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఉన్న బీసీ నాయకులు అందరూ తమ స్వార్థం వీడి బీసీ నాయకుల కొరకు ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేయాలని అందరూ ఏకతాటి పైకి వచ్చి ఎలక్షన్లలో మనలను వాడుకునే ప్రభుత్వాలను గద్దె దించి మనమే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి భార్గవ్ రాం, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి ఆకుల నాగరాజు, సర్పంచుల ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షులు సామంతుల ప్రభాకర్, పెండెం చిన్నగంగాధర్, బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గంగం జలజ, జిల్లా కార్యదర్శి గాలి పెల్లి గంగా ప్రసాద్, బాలె వరుణ్, గుగ్గిళ్ళ సత్యనారాయణ, ముత్యాల స్వామి, లక్ష్మీనారాయణ, బంగుడపు తిరుపతి ఉరిమిడ్ల శ్రీనివాస్, చందు ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

◆ హరి అశోక్ కుమార్

**కోరుట్ల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణములో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.... వయోవృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం వయోవృద్ధులైన తల్లిదండ్రులను వేధింపులకు, నిరాదరణకు గురిచేసిన కొడుకులకు, వారసులకు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించే అధికారం ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఉందన్నారు. కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ లలో ఆర్డీవో వినోద్ కుమార్ వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ అధికారిగా నిలిచారన్నారు. జిల్లా కేంద్రంలోసీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా హామీ ఇచ్చారన్నారు. కోరుట్ల డివిజన్ లో ప్రభుత్వం నియమించిన రాజీ అధికారులు పబ్బా శివానందం, గంటేది రాజ్ మోహన్, నల్ల లక్ష్మీ నారాయణ లు వయోవృద్ధుల కేసుల రాజీ లో చేస్తున్న కౌన్సిలింగ్ ల్లో చేస్తున్న కృషికి గుర్తింపుగా రాష్ట్ర హెూమ్ మినిస్టర్ మహమూద్ అలీ చేతుల మీదుగా ఇటీవల జరిగిన రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆవిర్భావ సదస్సులో ఉత్తమ రాజీ అధికారులుగా అవార్డులు పొందడం ను అభినందించారు. కేంద్రంలో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమ ఏర్పాటుకు కృషి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు, కోటి నిధులు మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ




ప్రభుత్వం ఇటీవల వయోవృద్ధుల చట్టం లో చేసిన సవరణలు సీనియర్ సిటిజన్స్ కు భరోసా నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.సి. హన్మంత రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాక్షుడు ఎం.డి. సైఫోద్దీన్, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, రాజయ్య, సాజిద్ అలీ, గంగారాం, అనసూయ, లక్ష్మి, పాల్గొన్నారు.

# జనగామలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇ వెస్ట్ కలెక్షన్ డ్రైవ్

◆ లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు

**జనగామ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జనగామలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇ వెస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు తెలిపారు. శుక్రవారం జనగామలో ప్రజామంటలు రిపోర్టర్ జి.కృష్ణ తో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు. అసలు ఇ-వేస్ట్ అంటే ఏమిటి? మనం వాడకుండా లైఫ్ అయిపోయిన, నిరూపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు. ఇ-వేస్ట్ అంటే విలువైన, విషపూరిత పదార్థాల మిశ్రమం. ఇ-వేస్ట్లో సగానికి పైగా ఇనుము, ఉక్కు, ప్లాస్టిక్లు, రాగి, అల్యూమినియం వంటి ఇతర లోహాలు ఉంటాయి. వీటిని తీసేయగా మిగిలిన వాటిలో పాదరసం, సీసం, కాడ్మియం, పాలీక్లోరినేటెడ్ బైఫినైల్స్, డయాక్సిన్లు వంటి ప్రమాదకరమైన పదార్థాలు ఉంటాయి. ఇవి మానవులకు ప్రాణహాని కలిగించగలవు. మీరు మీ పాత ఎలక్ట్రానిక్ వస్తువులను పాత సామాన్ల వ్యక్తికి అమ్మడం వలన వారు వాటిలోని లోహాలను తీస్కొని మిగిలిన పదార్థాలను చెత్తలో, నదులలో, చెరువుల్లో కలిపేస్తారు. వాటిని సరిగా రేసైకిల్ చేయకపోవడం వలన వాటి నుండి విలువడే విష రసాయనాలు, వాయువులు పర్యావరణానికి



పెనుముప్పు కలిగిస్తాయి. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రపంచవ్యాప్తంగా ఇ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ ని నిర్వహిస్తుంది. దీంట్లో కలెక్ట్ చేసిన వస్తువులని గవర్నమెంట్ అఫ్ ఇండియా తో భాగస్వాములు అయిన రిసైక్లింగ్ పార్టనర్స్ తో కలిపి సేఫ్ డిస్పోజ్ చేయబడును. ప్రతి వస్తువుకి ఒక మొక్క నాటబడును. జనగామలో ఈ ఇ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ ఫిబ్రవరి 10నుండి 13వ తేదీ వరకు నిర్వహిబడును. మీ ఇంట్లో నిరూపయోగంగా వున్న పాత ఎలక్ట్రానిక్ వస్తువులు (మొబైల్ ఫోన్స్, టివిలు, లాప్ టాప్ లు, పవర్ బ్యాంక్స్, చార్జర్స్, మానిటర్స్, ప్రింటర్స్, గృహోపకరణాలు, కేబుల్స్ ఏవైనా) వాటిని ఈ దిగువ తెలిపిన పాయింట్ లలో ఇచ్చి ఈ బృహత్కార్యంలో పాలు పంచుకోగలరు. లయన్స్ భవన్, హైదరాబాద్ రోడ్, 9396723272, కన్నా ప్రింటింగ్ ప్రెస్, దుర్గమ్మ గుడి దగ్గర, 9396723272, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీ, సూర్యాపేట రోడ్, 9490124838, సన్నీ మెడికల్ హాల్, స్వర్ణ కళా మందిర్ రోడ్ 9849154859, మెన్స్ క్లబ్ ఫ్యాషన్స్, హైదరాబాద్ రోడ్, 9246968605, గంగిశెట్టి చిరంజీవులు ఆడిటర్స్, ఓల్డ్ ఆంధ్రా బ్యాంకు దగ్గర, 9849156234, మరిన్ని వివరాలకు పై నెంబర్ లలో సంప్రదించాలని కన్న పరశురాములు తెలిపారు.





జగిత్యాల పట్టణం 7వ వార్డులో విఘ్నేశ్వర న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభించిన డా. బోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న నిర్వాహకులు మంద రవికుమార్ వసంత మరియు మహిళలు

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ, చంటయపల్లి గ్రామాలలో శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా



విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లమ్మ వాగు నుండి రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఎస్సీ కళాశాల వసతి గృహ
# అధికారులపై కలెక్టర్కు ఫిర్యాదు
### చేసిన స.హ రక్షణ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్.

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గంజ్ రోడ్డులో గల ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహం పర్యవేక్షించే అధికారులపై స.హ. రక్షణ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ జగిత్యాల జిల్లా శాఖ తరపున జిల్లా కలెక్టర్ కు శుక్రవారం ఫిర్యాదు చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహంలో గత సంవత్సరం అక్టోబర్ లో దసరా సెలవుల్లో డే అండ్ నైట్ వాచ్ మెన్ లు లేకున్నా వారు విధుల్లో ఉన్నట్టు ధృవ పత్రాలు జారీ చేసి వారికి పూర్తి జీతాలు చెల్లించారని తెలిపారు. ఈ విషయం ఆర్టీఐ ద్వారా అధికారులు స్వయంగా వెల్లడించారని, కావున కాంట్రాక్టర్లతో కుమ్ముక్కవడమే కాకుండా ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసిన వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కలెక్టర్ ను కోరినట్టు వివరించారు.

# పద్మశాలి ముద్దుబిడ్డ జెల్ల అరుణశ్రీకు పదోన్నతి
### మార్కండేయ దేవాలయం సందర్శన

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** పద్మశాలి ముద్దుబిడ్డ జెల్ల అరుణశ్రీ కు నూతనంగా ఐఏఎస్ పదోన్నతి పొందారు. జగిత్యాల లోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం ను సందర్శించి ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం పక్షాన అధ్యక్షుడు గౌరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, రవిచందు, మనపురి శ్రీనివాస్ వారికి చిరు సన్మానం చేయడం జరిగింది.



ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ.... శ్రీ భక్త మార్కండేయ దేవాలయం తనకు ఆధ్యాత్మికపరంగా చాలా ఇష్టమని తను ఏ కార్యం తలపెట్టిన ఈ దేవాలయంలో సందర్శించి అమ్మవారి ఆశీస్సులు కోరుతానని పద్మశాలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని విద్యార్థులు చదువులో మెలకువల గురించి తనను ఎల్లప్పుడూ సంప్రదించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి నర్సయ్య, బూస గంగారాం, మోత్కూరి గంగాధర్, ఒల్లాల గంగాధర్, ఏఎస్ వాసు, భోగ గంగాధర్, సిరిపురం జితేందర్ చిలుకమారి శ్రీనివాస్ మరియు పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదాత కటుకం గణేష్‌కు సన్మానం

**జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జిల్లాలోని కోరుట్ల నివాసి వేలాదిమంది కి రక్తదాన సంధానకర్తగా వ్యవహరించిన కటుకం గణేష్ ను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ శాఖల ఆధ్వర్యంలో సంఘాల కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి



హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... కోరుట్ల పట్టణంలో నే కాకుండా ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో రక్తం అత్యవసరం ఉన్నవారికి ఫోన్ చేసిన వెంటనే రక్తం అందించి వేలాది మంది ప్రాణాలు కాపాడారాన్నారు. ఇప్పటివరకు 4059 పేదలకు, అన్ని వర్గాలకు రక్తం అందించి ఎన్నో అవార్డులు ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలతొ అందుకున్నారని గణేష్ జిల్లాకే గర్వించదగ్గ వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు, కాన్సిలేషన్ అధికారి హన్మంత రెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకార్, జగిత్యాల అధ్యక్షుడు రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, ఎండి. యాకూబ్, కరుణ, అనసూయ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ నియమాలు పై అవగాహన కార్యక్రమం. గౌరవ ఎస్పీ భాస్కర్ సార్ జగిత్యాల సూచనల మేరకు మండల కేంద్రం లోని ప్రభుత్వ



జూనియర్ కళాశాల లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల గురించీ వివరించటం జరిగింది. కళాబృందం ఆద్వర్యంలో వీడియో ప్రదర్శిస్తు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఎస్సై ఉమా సాగర్, కలశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ గృహ వివరాల కోసం సహ చట్టం దరఖాస్తు

**మెట్ పల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణంలోని అక్రమంగా నిర్మించిన గృహ నిర్మాణాల వివరాలు కావాలని ప్రజా సమాచార అధికారి అయిన మెట్ పల్లి మునిసిపల్ మేనేజర్ శేసు గారి వెంకటలక్ష్మి కి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినట్టు న్యాయవాది మరియు తెలంగాణ జన సమితి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణంలోని 26 వార్డులలో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఇండ్లు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారన్నారు. మామూళ్ల మత్తులో అధికారులు కూడా చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అనుమతి లేకుండా మరియు అనుమతికి విరుద్ధంగా నిర్మించిన వాటిని తొలగించే విషయంలో మున్సిపల్, రెవిన్యూ మరియు ఎన్ పోర్స్ మెంట్ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గుతున్నారని ఆరోపించారు. గత మూడేళ్ళలో మెట్ పల్లి పట్టణంలోని అక్రమంగా నిర్మించిన వివరాల్ని సేకరించి, వాటిని చట్టప్రకారం కూల్చివేయడానికి మరియు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని దరఖాస్తు దారుడు పసునూరి శ్రీనివాస్ ఈ సందర్భంగా వివరించారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలాపి స్పెషల్ డ్రైవ్

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రధాన ఇందిరా గాంధీ చౌరస్తా మరియు సుభాష్ చౌరస్తా వద్ద



నెంబర్ ప్లేటు లేని వాహనాలాపి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 10 వాహనల వాహనలను సీజ్ చేసి ఇతరా 24 వాహానాలను 7500 రూపాయలు జరిమాన విధించడం జరిగింది... ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్ఐ ఉమాసాగర్, ఏఎస్ఐ రాములు, సత్యనారాయణ మరియూ డిస్టిక్ గార్డ్స్ పాల్గొన్నారు.

# ప్రేక్షకులను నిరాశపరిచేలా అమిగోస్

గత ఏడాది 'బింబిసార' చిత్రంతో ఘనవిజయాన్ని అందుకున్న నందమూరి కళ్యాణ్ రామ్...ఇప్పుడు దానికి పూర్తి భిన్నమైన 'అమిగోస్' అనే చిత్రంతో అతను ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ట్రైలర్ తో ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి కలగగా శుక్రవారం విడుదలయ్యింది. చూడ్డానికి అచ్చుగుద్దినట్లు ఒకేలా ఉండే సిద్దార్థ్.. మంజునాథ్.. మైకేల్.. మనుషులను పోలిన మనుషులను కలిపే ఒక వెబ్ సైట్ ద్వారా కలుస్తారు. వీరిలో సిద్దార్థ్.. రేడియో జాకీ అయిన ఇషికా (ఆషికా రంగనాథ్)ను ప్రేమిస్తాడు. మంజునాథ్.. మైకేల్ సాయంతో సిద్దార్థ్.. ఇషికాను మెప్పించి ఆమె తన ప్రేమలో పడేలా చేస్తాడు. ఆమెతో అతడికి నిశ్చితార్థం కూడా కుదురుతుంది. కానీ ఇంతలో నేషనల్ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ అధికారులు మంజునాథ్ ను వెంటాడి కాలుస్తారు. తర్వాత అతణ్ని తమ కస్టడీలోకి తీసుకుంటారు. దీని వెనుక ఉన్నది మైకేల్ అని తర్వాత తెలుస్తుంది. ఇంతకీ ఈ మైకేల్ ఎవరు.. తన నేపథ్యమేంటి.. అత్యంత ప్రమాదకరమైన అతడి నుంచి సిద్దార్థ్-మంజు ఎలా తప్పించుకున్నారు అన్నది



మిగతా కథ. నందమూరి కళ్యాణ్ రామ్ 'బింబిసార' లాంటి ఫాంటసీ టచ్ ఉన్న కథతో గత ఏడాది పెద్ద సక్సెస్ అందుకున్నాక 'అమిగోస్' కోసం ఈసారి పూర్తిగా రూటు మార్చేశాడు. 'మనిషిని పోలిన మనుషులు ముగ్గురు ఒక చోట చేరితే..' అనే హాలీవుడ్ సినిమాలను గుర్తు చేసే పాయింట్ మీద కొత్త దర్శకుడైన రాజేందర్ రెడ్డిని నమ్మి కళ్యాణ్ రామ్ సినిమా చేశాడు. ఈ పాయింట్ వినడానికి చాలా ఎగ్జైటింగ్ గా అనిపించేదే. కానీ ఇలాంటి పాయింట్లను తెర మీద ఆసక్తికరంగా ప్రెజెంట్ చేయడం.. రెండు గంటలకు పైగా ప్రేక్షకులను ఎంగేజ్ చేయడం అంత తేలికైన విషయం కాదు. అలాగే సినిమా అంతగా కొత్తగా అనిపించేలా చేస్తే.. ఉత్కంఠ రేకెత్తిస్తేనే మంచి ఫలితం ఉంటుంది. కానీ ఈ విషయంలో 'అమిగోస్' నిరాశపరుస్తుంది. నెగెటివ్ షేడ్స్ తో సాగే ఒక పాత్ర మీద మాత్రమే ఫోకస్ పెట్టడం.. మిగతా పాత్రలను తేల్చేయడం.. కథనంలో కొత్తదనం లేకపోవడం దీనికి మైనస్ అయ్యాయి. ప్రయోగం వికటించేలా.. విసిగించేలా సినిమా లేదు కానీ.. అదే సమయంలో 'వావ్' అనిపించేలా కూడా లేదు. 'అమిగోస్'లో కథేంటన్నది ట్రైలర్ చూస్తేనే అర్థం అయిపోయింది. ఒకే పోలికలతో ఉండే ముగ్గురు అనుకోకుండా కలవడం.. అందులో ఒక పాత్రకు నెగెటివ్ షేడ్స్ ఉండి మిగతా ఇద్దరినీ తిప్పలు పెట్టడం.. ఈ నేపథ్యంలో కథ సాగుతుందని ట్రైలర్ చూస్తేనే తెలిసిపోయింది. ఇలా కథేంటో తెలుసుకుని థియేటర్లోకి అడుగు పెట్టాక ప్రేక్షకులను ఎంగేజ్ చేయడం సవాలే. ఆరంభ సన్నివేశాలతో 'అమిగోస్' కొంత మేర సంతృప్తిపరుస్తుంది. కానీ ఒకే పోలికలున్న ముగ్గురు ఒక చోటికి చేరాక మాత్రం సినిమా రొటీన్ రూట్లోకి వచ్చేస్తుంది. కథానాయికతో హీరో ప్రేమలో పడడం.. అతడికి మిగతా ఇద్దరు సాయం చేయడం.. ఈ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ఒక మామూలు సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తాయి. భిన్నమైన పాత్రల్ని తెరపై చూస్తున్నపుడు కలగాల్సిన భయం.. ఉత్కంఠ మాత్రం కలగవు. ప్రేక్షకుల దృష్టి ఎంతసేపూ నెగెటివ్ క్యారెక్టర్ మీదే ఉంటుంది తప్ప.. వారి దృష్టిని ఆకర్షించేలా మిగతా పాత్రలేవీ లేకపోవడం మైనస్. ముగింపులో సైతం మెరుపులు లేకపోవడంతో ఒక సాధారణ సినిమాలాగే 'అమిగోస్' ముగుస్తుంది. కాస్త భిన్నమైన డైలాగ్ మాడ్యులేషన్ తోనూ ఈ పాత్రకు ప్రత్యేకత చేకూర్చడానికి కళ్యాణ్ రామ్ ప్రయత్నించాడు. మిగతా రెండు పాత్రలో ఏమంత విశేషం లేదు. కొత్త దర్శకుడు రాజేందర్ రెడ్డి ఎంచుకున్న పాయింట్ భిన్నమైందే. కానీ దాన్ని తెరపై ప్రెజెంట్ చేయడంలో అంత కొత్తదనం కనిపించలేదు.

# మరో ఘనత సొంతం చేసుకున్న ఆర్ఆర్ఆర్

దర్శకుడు ఎస్. ఎస్.రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన పాన్ ఇండియా వండర్ ఆర్ఆర్ఆర్ వరల్డ్ వైడ్ గా రికార్డులు సృష్టించడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టించింది. అంతర్జాతీయంగా పలువురి దృష్టిని ఆకర్షించడమే కాకుండా దేశ విదేశాల్లోనూ ఊహకందని స్థాయిలో వసూళ్లతో పాటు క్రేజ్ ని పలు అంతర్జాతీయ అవార్డుల్ని దక్కించుకుంటూ సత్తా చాటుకుంటోంది. ఇప్పటికే ఎన్నో అవార్డుల్ని దక్కించుకుంటూ వరుసగా సంచలనాలు సృష్టిస్తోంది. అంతర్జాతీయంగా ఇండియన్ సినిమా సత్తా ఏంటో చూపిస్తూ వరుస అవార్డుల్ని దక్కించుకుంటున్న ఈ చిత్రం ఆస్కార్ అవార్డులకు ఇటీవల షార్ట్ లిస్ట్ చేయబడిన విషయం తెలిసిందే. రీసెంట్ గా 'నాటు నాటు' సాంగ్ కు గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో గోల్డెన్ గ్లోబ్ పురస్కారాన్ని దక్కించుకోవడమే కాకుండా క్రిటిక్స్ ఛాయస్ న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్ అవార్డుల్ని కూడా సొంతం చేసుకుంది. జపాన్ 46వ అకాడమీ అవార్డ్స్ లో అవుట్ స్టాండిగ్ ఫారిన్ ఫిల్మ్ కేటగిరీలో ఆర్ఆర్ఆర్ అవార్డుని దక్కించుకుంది. తాజాగా మరో అరుదైన ఘనతని సొంతం చేసుకోవడం విశేషం. ప్రఖ్యాత డైలీ పాపులర్ న్యూస్ పబ్లికేషన్స్ వుల్చూర్ 'ఆర్ఆర్ఆర్‌లో



రామ్ చరణ్ ఇంట్రో సన్నివేశాన్ని ప్రపంచ సినిమాల్లోనిటాప్ 5 యాక్షన్ సీక్వెన్స్ లలో అత్యుత్తమ ఫైట్ గా నామినేట్ చేసింది. అంతే కాకుండా మొత్తం ఐదు విభాగాల్లో 'ఆర్ఆర్ఆర్ ని అభివర్ణిస్తూ నామినేట్ చేయడం విశేషం. బెస్ట్ స్టంట్ బెస్ట్గ÷ట్ బెస్ట్ కార్ ఛేజ్ బెస్ట్ ఏరియల్ స్టంట్ బెస్ట్ మోటర్ సైకిల్ స్టంట్ అంటూ ఐదు విభాగాల్లో 'ఆర్ఆర్ఆర్ ని నామినేట్ చేసింది. బెస్ట్ స్టంట్ ఇన్ యాక్షన్ ఫిల్మ్ విభాగంలో వంతెన ఫైట్ కి గానూ ఆర్ఆర్ఆర్ ని నామినేట్ చేయగా ఇతర సినిమాలైన 'అథేనా' (ఓపెనింగ్) టాప్ గన్ మావెరిక్ (శిక్షణ మాంటేజ్) టాప్ గన్ మావెరిక్ ( డాగ్గ÷ట్) అంబులెన్స్ (రివర్ హెలికాప్టర్ ఛేజ్)అని నామినేట్ చేసింది. ఇక బెస్ట్ ఫైట్ విభాగంలో టాప్ 5 ని ఎంపిక చేసింది. ఇక బెస్ట్ ఓవరాల్ యాక్షన్ సినిమా విభాగంలో అవతార్ 2 లాంటి హాలీవుడ్ సినిమాలని వెనక్కి నెట్టి రెండవ స్థానంలో నిలిచింది. ఇక బెస్ట్ షూటౌట్ విభాగంలో 'బు÷-లలెట్ ట్రైన్' నుంచి నాలుగు సినిమాలని వెనక్కి నెట్టి మొదటి స్థానంలో నిలిచింది. ఇలా ఐదు విభాగాల్లో 'ఆర్ఆర్ఆర్ ని నామినేట్ కావడం విశేషం. ఈ అవార్డులకు సంబంధించిన ఇతర నామినేషన్స్ ని త్వరలోనే ప్రకటించబోతున్నారు. అవార్డుల వేడుక కూడా ఇదే ఏడాది చివరలో జరగనుంది.

# నిర్మాతగా కొణిదెల సుష్మిత

టాలీవుడ్ తో పాటు ప్రతీ ఇండస్ట్రీలోనూ వారసులు రంగ ప్రవేశం చేయడం కెరీర్ లో నిలదొక్కుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తుండటం తెలిసిందే. ఇందులో ఇప్పటికే కొంత మంది వారసులు స్టార్ లుగా మంచి స్థాయికి చేరుకుంటే ఇప్పటికీ మరి కొంత మంది వారసులు తమ అస్థిత్వం కోసం శ్రమిస్తూనే వున్నారు. కొంత మంది హీరోలుగా ప్రయత్నాలు చేస్తుంటే మరి కొంత మంది కాస్ట్యూమ్ డిజైనర్ లుగా నిర్మాతలుగా డైరెక్టర్లుగా మంచి గుర్తింపు కోసం ట్రై చేస్తున్నారు. ఇదే తరహాలో మెగా ఫ్యామిలీ నుంచి ప్రొడక్షన్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది మెగా డాటర్ కొణిదెల సుష్మిత. మెగాస్టార్ నటిస్తున్న పలు సినిమాలకు కాస్ట్యూమ్ డిజైనర్ గా వ్యవహరిస్తూనే తన భర్త విష్ణుప్రసాద్‌తో కలిసి నిర్మాణ రంగంలోకి ప్రవేశించింది. గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై వెబ్ సిరీస్ లు సినిమాలు నిర్మించాలని తద్వారా నిర్మాతగా ఈ రంగంలో రాణించాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. తొలి ప్రయత్నంగా రెండు వెబ్ సిరీస్ లని నిర్మించింది. శ్రీకాంత్ ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రల్లో 'షూటౌట్ ఎట్ ఆలేర్' నటకిరీటి డా రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో 'సేనాపతి' అంటూ రెండు వెబ్ సిరీస్



లని నిర్మించింది. డా రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన 'సేనాపతి' కొంత వరకు పేరు తెచ్చింది. 'షూటౌట్ ఎట్ ఆలేర్' పేరు పెద్దగా వినిపించలేదు. ఆశించిన ఫలితాన్ని అందించలేదు. దీంతో యంగ్ హీరో సంతోష్ శోభన్ హీరోగా '96' ఫేమ్ గౌరీ కిషన్ హీరోయిన్ 'శ్రీదేవి శోభన్ బాబు' అనే మూవీని నిర్మించింది సుష్మిత. నిర్మాతగా తన కెరీర్ లో ఇదే తొలి సినిమా. ఈ మూవీ మేకింగ్ కోసం చాలా సమయం తీసుకున్నారు. కరెక్షన్ రీషూట్ ల వల్ల జాప్యం జరిగిందో లేక మేకింగ్ విషయంలో రాజీపడకూడదనే ఇంతగా ఈ ప్రాజెక్ట్ ని ఆలస్యం చేశారో ఏమో తెలియదు కానీ మొత్తానికి సుష్మిత నిర్మాతగా నిర్మించిన తొలి సినిమాగా రానున్న 'శ్రీదేవి శోభన్ బాబు' కొన్ని నెలల ఆలస్యంగా థియేటర్లలోకి రాబోతోంది. ఫిబ్రవరి 18న మహా శివరాత్రి సందర్భంగా ఎట్టకేలకు థియేటర్లలోకి రాబోతోంది. సుష్మిత ఆశలన్నీ ఇప్పుడు 'శ్రీదేవి శోభన్ బాబు'నే వున్నాయి. ఇంత వరకు చిరు కనుసన్నల్లో నిర్మాణ వ్యవహారాలు చూసుకున్న సుష్మిత తొలి సారి ఇండిపెండెంట్ గా ఈ మూవీ నిర్మాణ వ్యవహారాలు చూసుకున్నారట. అంటే ఈ మూవీతో తానేంటో తన జడ్జిమెంట్ ఏంటో సుష్మిత నిరూపించుకోబోతున్నారన్నమాట. ఈ నేపథ్యంలోనూ 'శ్రీదేవి శోభన్ బాబు' సుష్మిత కు అత్యంత కీలకంగా మారినట్టుగా తెలుస్తోంది. మరి 'శ్రీదేవి శోభన్ బాబు' మెగా డాటర్ ఫేట్ మార్చేనా? అన్నది తెలియాలంటే ఫిబ్రవరి 18 వరకు వేచి చూడాల్సిందే.



ఎలక్షన్ కార్డు కు ఆధార్ కార్డు నెంబర్ అనుసంధానం చేయాలని తెలిపిన ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ మహేశ్వర్.

## 13న సనత్ నగర్ బీ.ఆర్.ఎస్. జనరల్ బాడీ సమావేశం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం ఈ నెల 13 వ తేదీన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మారేడ్ పల్లి లో జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు, అదేరోజున డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభం, పరేడ్ గ్రౌండ్ లో బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఈ సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పార్టీ శ్రేణులతో ఏర్పాట్లపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు.

## కిరణ్ అబ్బవరంను కిందికి లాగుతున్నారా?


రాజావారు రాణిగారు సినిమాతో యూత్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించిన కిరణ్ అబ్బవరం ఎస్ఆర్ కళ్యాణమండపం చిత్రంతో కమర్షియల్ సక్సెస్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. అప్పటి నుండి కూడా కిరణ్ అబ్బవరం సినిమా అనగానే ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇటీవల ఆయన ఆశించిన స్థాయిలో సక్సెస్ లను సొంతం చేసుకోలేక పోయాడు. కానీ త్వరలో రాబోతున్న 'వినరో భాగ్యము విష్ణు కథ' సినిమా తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకోబోతున్నట్లుగా నమ్మకం వ్యక్తం అవుతోంది. అల్లు అరవింద్



కాంపౌండ్ నుండి రాబోతున్న సినిమా అవ్వడంతో పాటు తాజాగా విడుదల అయిన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఒక విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమా యూత్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉంది. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో కిరణ్ అబ్బవరం మరింత జోష్ తో ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. తాజాగా సినిమా ప్రమోషన్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. తన గురించి సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. తన గురించి వెనుక కుట్ర జరుగుతుంది అంటూ ఆరోపించాడు. కిరణ్ అబ్బవరం ను కిందకు లాగేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయట.. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే అంటున్నాడు. కిరణ్ అబ్బవరం ను కిందకి లాగేది ఎవరు.. ఎవరికి ఆ అవసరం ఉందంటూ ఒక వర్గం సోషల్ మీడియా జనాలు చర్చ మొదలు పెట్టారు. పెద్ద ఎత్తున వినరో భాగ్యము విష్ణు కథ సినిమా యొక్క ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో మంచి స్పందన వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కిరణ్ అబ్బవరం మంచి సినిమాలు చేస్తే కచ్చితంగా జనాలు ఆదరిస్తారు.. ఎవరో వెనక్కి లాగినా కూడా ఏం జరగదు.. కనుక మంచి కథలు ఎంపిక చేసుకుని ముందుకు వెళ్లడం ఉత్తమం. ప్రేక్షకులు తన నుండి ఎలాంటి కథలు కోరుకుంటున్నారో గుర్తించి కిరణ్ అబ్బవరం ఆ తరహా కథలు ఎంపిక చేసుకోవాలి.

## దసరా నుంచి మరో పాట విడుదలకు సిద్ధం

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'దసరా'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన ధూమ్ ధామ్ సాంగ్, టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెకెండ్ సాంగ్ రిలీజ్ డేట్‌ను గురువారం అనౌన్స్ చేశారు. వాలెంటైన్స్ డేకి ఒక రోజు ముందుగా, అంటే ఫిబ్రవరి 13న 'ఓరి వారి' అనే హార్ట్‌బ్రేక్ ఆంథమ్‌ని విడుదల చేయనున్నట్టు చెప్పారు. మళ్లీ మళ్లీ వినేలా ఈ పాట ఉంటుందని ట్వీట్ చేశాడు నాని. పాత సైకిల్, పగిలిపోయిన కూలింగ్ గ్లాసెస్, టేప్ రికార్డర్, గాజు సీసాలు తగులుతున్న సౌండ్, వెలుగుతున్న లాంతర్లతో విడుదల చేసిన ప్రోమో వీడియో ఆకట్టుకుంది. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నాడు. మార్చి 30న పాన్ ఇండియా వైడ్‌గా సినిమా రిలీజ్ కానుంది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com